RNI NO:TELTEL/ 2023/89546




# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 158 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 15 అక్టోబర్ 2025 | వెల : 4/-



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326




## మాది న్యాయబద్ధమైన కోరిక..

- 42% కోసం తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన జీవో చారిత్రాత్మకం
- ప్రజల జీవితాలు బాగుపరచాలని చిత్తశుద్ధితో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు చేపట్టింది
- అడుగడుగున బీజేపీ, బీఆర్ఎస్ వ్యతిరేకిస్తూ వచ్చినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం ఎక్కడ వెనక్కు తగ్గలేదు
- పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలకు వెళ్లాలని హైకోర్టు తీర్పు ఇవ్వడం బాధాకరం
- పూర్తి వివరాలతో హైకోర్టులో వాదించినప్పటికీ స్టే విధించారు
- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్


## ఆ టీచర్ల నియామక పరీక్ష చెల్లదు

ఎగ్జామ్ మళ్లీ నిర్వహించాల్సిందే'

పరీక్ష కేవలం ఆంగ్లంలో మాత్రమే నిర్వహించడం చెల్లుబాటు కాదు

నోటిఫికేషన్‌లోని అంశాలను విస్మరించడం నిబంధనల ఉల్లంఘనే

స్పష్టం చేసిన సుప్రీంకోర్టు





హైదరాబాద్

తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ రిక్రూట్‌మెంట్ బోర్డు క్రాఫ్ట్ టీచర్ల నియామకం కోసం 2023లో జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం మళ్లీ పోటీ పరీక్ష నిర్వహించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. 2023 ఏప్రిల్ 5న జారీ చేసిన నోటిఫికేషన్ నెం.07/2023లో పోటీ పరీక్షను తెలుగు, ఆంగ్ల భాషల్లో నిర్వహిస్తామని పేర్కొని, ఆంగ్లంలో మాత్రమే నిర్వహించడాన్ని సుప్రీంకోర్టు తప్పు బట్టింది. అది నిబంధనల ఉల్లంఘన - మిగతా3లో



## కదులుతున్న బస్సులో మంటలు

- 12 మంది ప్రయాణికులు సజీవ దహనం..!
- కదులుతున్న బస్సులో మంటలు చెలరేగాయి
- కొద్ది నిమిషాల్లోనే బస్సంతా మంటలు వ్యాపించాయి.
- దాదాపు 20 కిలోమీటర్లు ప్రయాణించిన తర్వాత, బస్సు వెనుక నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి



## సమాఖ్య వ్యవస్థకు ఏమైంది?

- ఈడీపై సుప్రీం మరోసారి సీరియస్
- "రాష్ట్ర పోలీసుల హక్కులను ఉల్లంఘించడం లేదా?
- మీకు అనుమానం వచ్చినప్పుడల్లా మీ సొంతంగా దర్యాప్తు చేస్తారా?
- ఈ కేసుపై రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు చేయడం లేదా?

## బీజేపీ తొలి జాబితా రెడీ



- అంతా ఊహించినట్లుగానే బీజేపీ 101 స్థానాల్లో పోటీకి సిద్ధమవుతోంది
- ఈ నేపథ్యంలోనే భారతీయ జనతా పార్టీ మంగళవారం (అక్టోబర్ 14) ఎన్నికలకు తన మొదటి జాబితాను విడుదల
- జాబితా ప్రకారం, నంద్ కిషోర్ యాదవ్‌కు నిరాశ ఎదురైంది
- ఈ జాబితాలో మొత్తం 71 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది కమలం పార్టీ

## అందుకు ముందస్తు అనుమతి తీసుకోవాల్సిందే

- బీహార్ రాజకీయ పార్టీలకు ఈసీ ఆదేశం
- ఎన్నికల ప్రచార ప్రకటనలకు పార్టీలు తప్పనిసరిగా ముందస్తు అనుమతులు తీసుకోవాలని సూచన
- రాజకీయ ప్రచారాల్లో పారదర్శకత, జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడం కోసం ఈ చర్యలు




## సుప్రీం కోర్టు మెట్లెక్కిన సర్కార్




- జీవో నంబర్ 9పై రాష్ట్ర హైకోర్టు ఈ నెల 9న మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడం తెలిసిందే.
- రిజర్వేషన్లను 50 శాతం పరిమితికి లోబడి ఉండాలని రాజ్యాంగంలో ఎలాంటి నిబంధనలు లేవని స్పష్టం
- 50 శాతం పరిమితి అనేది కేవలం సుప్రీంకోర్టు మార్గదర్శకంగా మాత్రమే

హైదరాబాద్

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ల అంశం మళ్లీ సుప్రీంకోర్టుకు చేరింది. రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9పై రాష్ట్ర హైకోర్టు ఈ నెల 9న మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడం తెలిసిందే. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ, తెలంగాణ ప్రభుత్వం సోమవారం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ మేరకు స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసింది. తెలంగాణ ప్రభుత్వం పిటిషన్‌లో పేర్కొన్న ప్రకారం, రిజర్వేషన్లను 50 శాతం పరిమితికి లోబడి ఉండాలని రాజ్యాంగంలో ఎలాంటి నిబంధనలు లేవని స్పష్టం చేసింది. 50 శాతం పరిమితి అనేది కేవలం సుప్రీంకోర్టు మార్గదర్శకంగా మాత్రమే పేర్కొన్న విషయాన్ని స్పష్టం చేసింది. అయితే కొన్ని ప్రత్యేక సందర్భాల్లో - మిగతా3లో



## 15 మిలియన్ డాలర్ల పెట్టుబడి

- మోదీతో మాట్లాడిన పిచాయ్
- భారత్ నుంచి ఆసియా దేశాలకు సేవలు
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ మధ్య ఢిల్లీలో ఒప్పందంపై సంతకాలు జరిగాయి
- గూగుల్ ఏఐ హబ్ వల్ల పెద్ద ఎత్తున క్లీన్ ఎనర్జీ మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి

## కాంగ్రెస్ పాలనలో కుప్పకూలుతున్న తెలంగాణ ఆర్థిక వ్యవస్థ

- మూడు నెలలు నెగిటివ్ ద్రవ్యోల్బణం పాలన వైఫల్యానికి నిదర్శనం
- అనాలోచిత విధానాలు.., ఆర్థిక నిర్వహణలో రేవంత సర్కారు ఫెయిల్
- రాష్ట్రం తిరోగమనం వైపు పయనిస్తున్నదంటూ మాజీ మంత్రి హరీశ్ రావు ఆందోళన
- తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రుణాత్మక ద్రవ్యోల్బణం మూడు సార్లు నమోదు కావడం ఇదే మొదటి సారి
- కేసీఆర్ పాలనలో అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ



హైదరాబాద్

కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కుప్పకూలే దిశగా పయణిస్తున్నదని మాజీ మంత్రి హరీశ్ రావు ఆందోళన వ్యక్తం చేసారు. ప్రభుత్వ అనాలోచిత విధానాలు, ఆర్థిక నిర్వహణలో ఘోర వైఫల్యం వల్ల రాష్ట్రానికి ఈ దుస్థితి వచ్చిందన్నారు. భారత దేశ రిటైల్ ద్రవ్యోల్బణం 1.54శాతంగా నమోదైతే, తెలంగాణలో నెగిటివ్ ద్రవ్యోల్బణం నమోదు అవుతుండటం మందగించిన ఆర్థిక పతనానికి సంకేతంగా నిలుస్తున్నదన్నారు. జూన్: -0.93%, జూలై: -0.44%, సెప్టెంబర్: -0.15% లలో వరుసగా నాలుగు నెలల్లో మూడు నెలలు డిఫ్లేషన్ నమోదు కావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రుణాత్మక ద్రవ్యోల్బణం మూడు సార్లు నమోదు కావడం ఇదే - మిగతా3లో




## కాంగ్రెస్ కూటమికి మజ్లిస్ షాక్

- గత ఎన్నికల్లో ఓట్లు చీల్చి హస్తం కూటమికి గట్టి ఝలక్ ఇచ్చిన మజ్లిస్
- ఎంఐఎం ప్రకటించిన 32 స్థానాలు మొత్తం 16 జిల్లాలకు చెందినవి
- ముఖ్యంగా ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్న సీమాంచల్ ప్రాంతంపై ఆ పార్టీ ప్రధానంగా దృష్టి సారించింది

# 15 మిలియన్ డాలర్ల పెట్టుబడి



న్యూఢిల్లీ : విశాఖలో గూగుల్ పెట్టబోయే పెట్టుబడి మరో ఐదు బిలియన్ డాలర్లకు పెరిగింది. ఇప్పటి వరకూ పది బిలియన్ డాలర్లను వచ్చే ఐదేళ్లలో పెట్టుబడిగా పెడతారని అనుకున్నారు. కానీ అది పదిహేను బిలియన్ డాలర్లకు పెంచినట్లుగా ఒప్పందం సమయంలో ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ మధ్య ఢిల్లీలో ఒప్పందంపై సంతకాలు జరిగాయి. విశాఖ పట్నం ఎఐ హబ్ భారతదేశ డిజిటల్ భవిష్యత్తుకు ల్యాండ్ మార్క్ పెట్టుబడి ఇది అమెరికా వెలుపల మా అతిపెద్ద హబ్‌గా ఉంటుంది, భారత్‌తో పాటు ఆసియా దేశాలకు కూడా సేవలు అందిస్తుంది అని గూగుల్ క్లౌడ్ సిఈఓ థామస్ కురియన్ ప్రకటించారు. ఈ ఒప్పందం తర్వాత గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ ట్విట్టర్ లో స్పందించారు. భారత ప్రధాని నరేంద్రమోదీతో మాట్లాడాను నే.. విశాఖపట్నంలో మా మొదటి హబ్ ప్రణాళికలు పంచుకున్నాను తెలిపారు. ఇది ల్యాండ్‌మార్క్ డెవలప్‌మెంట్. గిగావాట్ స్థాయి కంప్యూట్ కెపాసిటీ, కొత్త అంతర్జాతీయ సబ్‌సీ గేట్‌వే, పెద్ద ఎత్తున ఎనర్జీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో ఇది భారతదేశ ఆవిష్కరణలను వేగవంతం చేస్తుందని సుందర్ పిచాయ్ ప్రకటించారు. గూగుల్ ఎఐ హబ్ వల్ల పెద్ద ఎత్తున క్లీన్ ఎనర్జీ మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి. భారతీయ సంస్థలు, డెవలపర్లు, యూజర్లకు కట్టింగ్-ఎడ్జ్ టెక్నాలజీని అందించి, దేశవ్యాప్తంగా ఆవిష్కరణలు, ఉద్యోగాల సృష్టిని వేగవంతం చేస్తుందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తున్న ఈ 1 గిగావాట్ హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్యాంపస్ భారతదేశంలోనే అతిపెద్దది. గిగావాట్ స్థాయి కంప్యూటింగ్, ఆధారిత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ? మోడల్స్ ట్రైనింగ్, డెవలప్‌మెంట్‌కు అవసరమైన సూపర్ కంప్యూటర్ స్థాయి పవర్. కొత్త అంతర్జాతీయ సబ్‌మెరైన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ , గూగుల్ గ్లోబల్ ఫైబర్-ఆప్టిక్ నెట్‌వర్క్‌తో ఇంటిగ్రేట్ అవుతుంది. ఇది డేటా ట్రాన్స్‌ఫర్ స్పీడ్‌ను 100 రెట్లు పెంచుతుంది. పెద్ద ఎత్తున పర్యావరణ స్నేహపూర్వక ఎనర్జీ సోర్సెస్, సోలార్ , విండ్ పవర్‌తో పనిచేస్తుంది. ఇది ఆపరేషన్ల‌కు అవసరమైన భారీ ఎనర్జీని సస్టైనబుల్‌గా అందిస్తుంది. ఈ పెట్టుబడి భారత మిషన్‌కు కీలకం. ప్రొఫెషనల్స్‌కు స్కిల్ డెవలప్‌మెంట్, డిజిటల్ ఎకానమికి బూస్ట్ ఇస్తుందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా 1.8 లక్షలకు పైగా ఉద్యోగాలు (డైరెక్ట్ & ఇన్‌డైరెక్ట్) యువతకు లభిస్తాయి. విశాఖపట్నాన్ని గ్లోబల్ టెక్ హబ్‌గా మార్చుతుంది. భారతీయ స్టార్టప్‌లు, సంస్థలు గూగుల్ టూల్స్ (జెమిని, వెర్టెక్స్ మోడల్స్)ని ఉపయోగించి, హెల్త్‌కేర్, ఎడ్యుకేషన్, అగ్రికల్చర్ వంటి రంగాల్లో ఆవిష్కరణలు చేయవచ్చు. అదాని గ్రూప్ కూడా గూగుల్ తో జత కట్టింది. అదాని గూగుల్ పార్ట్‌నర్‌షిప్‌తో విశాఖలో అతిపెద్ద డేటా సెంటర్ నిర్మిస్తున్నాము. డిమాండ్‌లకు స్పెషల్‌గా డిజైన్ చేసినది అని ప్రకటించారు. భారతీ ఎయిర్‌టెల్ కూడా డేటా సెంటర్ నిర్మాణంలో భాగస్వామిగా ఉంది. ప్రాజెక్ట్ 5 సంవత్సరాల్లో పూర్తవుతుంది. మొదటి ఫేజ్‌లో డేటా సెంటర్ నిర్మాణం, 2026లోపు ఆపరేషన్స్ మొదలవుతాయి. గూగుల్ స్కిల్లింగ్ ప్రోగ్రామ్‌లు, లోకల్ డెవలపర్ కమ్యూనిటీలకు సపోర్ట్ కూడా భాగమవుతాయి. ఈ పెట్టుబడి గ్లోబల్ టెక్ జెయింట్స్ మధ్య పోటీలో భాగం ? అమెజాన్, మైక్రోసాఫ్ట్ కూడా భారత్‌లో ఇన్వెస్ట్‌మెంట్స్ పెంచుతున్నాయి.

**ఏఐ హబ్ అవుతుంది**

టెక్నాలజీ ప్రపంచంలో ఆంధ్రప్రదేశ్‌కు, ముఖ్యంగా విశాఖపట్నానికి భారీ గుర్తింపు లభించనుంది. ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్, తమ మొట్టమొదటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) హబ్‌ను విశాఖలో ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. దీనిపై గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ సోషల్ మీడియాలో స్పందించారు. భారతదేశంలో ఏఐ ఆవిష్కరణలను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ కీలక ముందడుగు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సుందర్ పిచాయ్, "విశాఖపట్నంలో ఏర్పాటు చేయనున్న గూగుల్ తొలి ఏఐ హబ్ ప్రణాళికలను ప్రధాని నరేంద్ర మోదీతో పంచుకోవడం చాలా సంతోషంగా అనిపించింది. ఇవాళ జరిగింది ఒక చారిత్రాత్మక పరిణామం" అని పేర్కొన్నారు. ఈ హబ్ కేవలం ఒక కార్యాలయంగా కాకుండా, అత్యంత శక్తివంతమైన సాంకేతిక కేంద్రంగా రూపుదిద్దుకోనుందని వివరించారు. ఈ ఏఐ హబ్ ద్వారా గిగావాట్ స్థాయి కంప్యూటింగ్ సామర్థ్యం, కొత్త అంతర్జాతీయ సబ్‌సీ గేట్‌వే, భారీ ఇంధన మౌలిక సదుపాయాలు ఒకేచోట అనుసంధానించనున్నట్లు సుందర్ పిచాయ్ తెలిపారు. ఈ వ్యవస్థ ద్వారా గూగుల్ తమ అత్యాధునిక టెక్నాలజీని భారతీయ సంస్థలకు, వినియోగదారులకు మరింత చేరువ చేస్తుందని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా ఏఐ ఆవిష్కరణలను వేగవంతం చేయడంతో పాటు, ఆర్థిక వృద్ధికి ఇది ఎంతగానో దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గూగుల్ తీసుకున్న ఈ నిర్ణయంతో విశాఖ నగరం గ్లోబల్ టెక్నాలజీ మ్యాప్‌లో కీలక స్థానాన్ని సంపాదించుకోనుంది.

# బీజేపీ తొలి జాబితా రెడీ



న్యూఢిల్లీ : బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి భాగస్వామ్య పక్షాల మధ్య సీట్ల సర్దుబాటు కొలిక్కి వచ్చింది. అంతా ఊహించినట్లుగానే బీజేపీ 101 స్థానాల్లో పోటీకి సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే భారతీయ జనతా పార్టీ మంగళవారం (అక్టోబర్ 14) ఎన్నికలకు తన మొదటి జాబితాను విడుదల చేసింది. జాబితా ప్రకారం, నంద్ కిషోర్ యాదవ్‌కు నిరాశ ఎదురైంది. రత్నేష్ కుష్వాహాకు పాట్నా సాహిబ్ నుండి పోటీ చేసే అవకాశం లభించింది. ఈ జాబితాలో మొత్తం 71 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది కమలం పార్టీ. మిగిలిన సీట్లకు అభ్యర్థులను రెండవ జాబితాలో ప్రకటిస్తారు.నంద్ కిషోర్ యాదవ్ తో పాటు, మంత్రి మోతీలాల్ ప్రసాద్ టికెట్ ఎన్నికల బరి నుంచి తప్పించారు. రామ్‌సురత్ రాయ్ టికెట్ ఔరాయ్‌కు టికెట్ దక్కలేదు. ఎమ్మెల్సీ, ఆరోగ్య మంత్రి మంగళ్ పాండే సివాన్ నుంచి బరిలోకి దిగుతున్నారు. జేడీయు మాజీ ఎంపి సునీల్ కుమార్ పింటు తిరిగి బీజేపీలోకి వచ్చారు. ఆయన సీతామర్హి స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా టికెట్ దక్కించుకున్నారు తన టికెట్ కట్ అయిన తర్వాత, నంద్ కిషోర్ మాట్లాడుతూ, "నేను బీజేపీ నిర్ణయానికి కట్టుబడి ఉన్నాను. పార్టీ నాకు చాలా ఇచ్చింది. పార్టీతో నాకు ఎటువంటి ఫిర్యాదులు లేవు. కొత్త తరానికి స్వాగతం." అంటూ పేర్కొన్నారు. "పాట్నా సాహిబ్ అసెంబ్లీ ప్రజలు నన్ను వరుసగా ఏడుసార్లు గెలిపించారు. బీజేపీ అభ్యర్థిగా నాపై చూపిన ఆప్యాయత, ప్రేమను నేను ఎప్పటికీ మర్చిపోలేను" అని అన్నారు.మరోవైపు, బీజేపీ ఖజౌలి నుండి అరుణ్ ప్రసాద్‌ను పోటీకి దింపింది. ఈ సీటు ఉపేంద్ర కుష్వాహాకు వెళ్తుందని చర్చ జరిగింది. తారాపూర్ నుండి టికెట్ దక్కించుకున్న తర్వాత, సామ్రాట్ చౌదరి మాట్లాడుతూ, "2025 బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ ప్రకటించిన అభ్యర్థులందరికీ హృదయపూర్వక అభినందనలు. ప్రధాని మోదీ, సీఎం నితీష్ కుమార్ కృషి, ఎన్డీఏ ఐక్యత, అందరి కృషి కారణంగా, ప్రతి సీటులో విజయం సాధిస్తాము" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇదిలావుంటే, బీహార్‌లో ఈసారి రెండు దశల్లో పోలింగ్ జరుగుతుంది. మొదటి దశ నవంబర్ 6న, రెండవ దశ నవంబర్ 11న జరుగుతుంది. మొదటి దశకు నామినేషన్ ప్రక్రియ జరుగుతోంది. అభ్యర్థులు అక్టోబర్ 17 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

# కాంగ్రెస్ కూటమికి మజ్లీస్ షాక్




పాట్నా : హార్‌లో మరోసారి కాంగ్రెస్ కూటమికి షాక్ ఇచ్చేందుకు ఎంఐఎం సిద్ధమైంది. గత ఎన్నికల్లో ఓట్లు చీల్చి హస్తం కూటమికి గట్టి ఝలక్ ఇచ్చిన మజ్లీస్.. ఈ సారి కూడా ఎన్నికల బరిలో నిలిచింది. ఇప్పటికే అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో 32 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. సాధారణంగా ప్రధాన పార్టీలు పాట్నా నుంచి జాబితాలు ప్రకటిస్తుంటగా.. ఎంఐఎం ఆ సంప్రదాయాన్ని పక్కన పెట్టి ముస్లిం జనాభా అధికంగా ఉన్నకిషన్‌గంజ్‌లోని సింఘియా ప్రాంతంలో ఉన్న పార్టీ కార్యాలయంలో ఈ జాబితాను ప్రకటించడం గమనార్హం. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అఖ్తరుల్ ఇమాన్, జాతీయ ప్రతినిధి ఆదిల్ హసైన్ కలిసి మీడియా ముందు అభ్యర్థుల పేర్లను వెల్లడించారు. ఎంఐఎం ప్రకటించిన 32 స్థానాలు మొత్తం 16 జిల్లాలకు చెందినవి. ముఖ్యంగా ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్న సీమాంచల్ ప్రాంతంపై ఆ పార్టీ ప్రధానంగా దృష్టి సారించింది. కిషన్‌గంజ్, కోచాధామన్, బహదూర్‌గంజ్, ఠాకూర్‌గంజ్, అమౌర్, బాయసీ, కస్బా, బలరాంపూర్, ప్రాణ్‌పూర్, మనిహారి, బరారి, కద్వా, హాట్, అరరియా నియోజకవర్గాలు దీన్ని పరిధిలోకి వస్తాయి. సీమాంచల్‌తో పాటు గయా, దర్భంగా, భాగల్పూర్, సివాన్, గోపాల్‌గంజ్ వంటి ఇతర జిల్లాల్లో కూడా అభ్యర్థులను నిలబెట్టడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా విస్తరించే లక్ష్యాన్ని ఎంఐఎం స్పష్టం చేసింది.

ఆర్జేడీతో పొత్తు ప్రతిపాదన విఫలం..!

పార్టీ అధ్యక్షుడు అఖ్తరుల్ ఇమాన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ..రాష్ట్ర రాజకీయాల్లో మూడో ఫ్రంట్‌గా రంగంలోకి దిగేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. సెక్యులర్ ఓట్ల విభజన×× జరగకుండా ఉండేందుకు తాము ఆర్జేడీతో పొత్తుకు ప్రతిపాదనలు పంపించామని.. కానీ వారు స్పందించకపోవడంతో స్వతంత్రంగా పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. అభ్యర్థుల ఎంపికలో సామాజిక సమానత్వం, ప్రాంతీయ సమతుల్యతకు ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. త్వరలో విడుదల చేసే మిగతా జాబితాలలో మహిళలకు గౌరవప్రదమైన ప్రాతినిధ్యం కల్పిస్తామని ఇమాన్ హామీ ఇచ్చారు. ఎంఐఎం ఈ నిర్ణయం ద్వారా సీమాంచల్ ప్రాంతాన్ని తమ మద్దతు బేస్‌గా మార్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. గత ఎన్నికల్లో కిషన్‌గంజ్‌లో విజయం సాధించిన ఎంఐఎం, ఈసారి మరిన్ని స్థానాల్లో విజయంపై దృష్టి సారించింది.ఎంఐఎం ఏకపక్ష నిర్ణయం కారణంగా ముస్లిం ఓట్లు చీలిపోయి ఆర్జేడీ ? కాంగ్రెస్ కూటమికి నష్టం జరగడంతో పాటు రాష్ట్ర రాజకీయాలు కొత్త మలుపు తిరిగే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ తొలి జాబితా విడుదల బీహార్ ఎన్నికల వాతావరణాన్ని మరింత వేడెక్కించింది.

## కదులుతున్న బస్సులో మంటలు



రాజస్థాన్‌లో మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కదులుతున్న బస్సులో మంటలు చెలరేగాయి. దాంతో పది నుంచి 12 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. వివరాల్లోకి వెళితే.. జైసల్మేర్ నుంచి జోధ్‌పూర్ వెళ్తున్న ప్రైవేటు బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు పిల్లలు, నలుగురు మహిళలు ఉన్నట్లుగా తెలుస్తున్నది. గాయపడ్డ వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. తీవ్రమైన గాయాలైన వారిని జోధ్‌పూర్‌కు తరలించారు. కదులుతున్న బస్సుల్లోనే ఒక్కసారిగా పొగలు వచ్చాయి. కొద్ది నిమిషాల్లోనే బస్సంతా మంటలు వ్యాపించాయి. సమాచారం మేరకు.. జైసల్మేర్-జోధ్‌పూర్ హైవేలోని థైయత్ గ్రామం సమీపంలో మధ్యాహ్నం 3.30 గంటల ప్రాంతంలో ఈ దుర్ఘటన జరిగింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 57 మంది ప్రయాణికులు ఉన్నారు. బస్సు ఎప్పటిలాగే మధ్యాహ్నం 3 గంటలకు జైసల్మేర్ నుంచి జోధ్‌పూర్‌కు బయలుదేరింది. దాదాపు 20 కిలోమీటర్లు ప్రయాణించిన తర్వాత, బస్సు వెనుక నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. డ్రైవర్, ప్రయాణికులు తేరుకునే లోపే బస్సంతా మంటలు వ్యాపించాయి. బస్సులో ఉన్న చిక్కుకున్న వారంతా కేకలు వేశారు. పలువురు ప్రయాణికులు కిటికీలు పగులగొట్టి బయటపడ్డారు. చాలా మంది లగేజీ అంతా మంటల్లో కాలిపోయింది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులంతా అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఫైర్, పోలీసు సిబ్బందికి సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది వేగంగా స్పందించి ఫైర్ ఇంజన్లతో సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అయితే, బస్సులో మంటలు వ్యాపించడానికి కారణాలు మాత్రం తెలియరాలేదు. ఈ విషయంపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. బస్సు ఇంజన్ లేదంటే వైరింగ్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఉండవచ్చని భావిస్తున్నారు. ప్రమాదంలో చాలామంది ప్రయాణికు ముఖాలు, చేతులు, కాళ్లు, పలుచోట్ల కాలిన గాయాలయ్యాయి.

## సమాఖ్య వ్యవస్థకు ఏమైంది?



తమిళనాడు మద్యం కుంభకోణం ఆరోపణలపై దర్యాప్తు జరుపుతోన్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌పై సర్వోన్నత న్యాయస్థానం మరోసారి అసహనం వ్యక్తం చేసింది. ఈ విషయంలో దర్యాప్తు చేస్తున్న రాష్ట్ర పోలీసుల హక్కులను లాగేసుకోవడం లేదా? అని ప్రశ్నించింది. ఈ సందర్భంగా సమాఖ్య వ్యవస్థ సంగతేంటని మరోసారి నిలదీసింది. "రాష్ట్ర పోలీసుల హక్కులను ఉల్లంఘించడం లేదా? మీకు అనుమానం వచ్చినప్పుడల్లా మీ సొంతంగా దర్యాప్తు చేస్తారా? సమాఖ్య వ్యవస్థకు ఏమైంది..? ఈ కేసుపై రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు చేయడం లేదా? శాంతి భద్రతలను ఎవరు నియంత్రిస్తారు. గత ఆరేళ్లలో ఈడీకి సంబంధించి ఎన్నో కేసులు చూశాను. మళ్లీ నేనేం చెప్పదలచుకోలేదు" అని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు. తమిళనాడులో మద్యం రిటైలర్ 'టాస్మాక్'లో అవకతవకలకు సంబంధించి రాష్ట్ర పోలీసులు, అవినీతి నిరోధక శాఖ నమోదు చేసిన కేసుల ఆధారంగా ఈడీ మనీలాండరింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. ఈ క్రమంలో మార్చిలో ఆ సంస్థ ప్రధాన కార్యాలయంలో సోదాలు జరిపింది. మే నెలలో సంబంధిత అధికారుల ఇళ్లల్లోనూ తనిఖీలు చేసింది. చివరకు ఈ వ్యవహారం సుప్రీం కోర్టుకు చేరుకుంది. విచారణ చేపట్టిన ధర్మాసనం.. ఈడీ అన్ని హద్దులు దాటుతోందని, సమాఖ్య పాలన భావనను ఉల్లంఘిస్తోందని ఆక్షేపించింది. టాస్మాక్‌పై జరుగుతున్న మనీలాండరింగ్ దర్యాప్తుపై స్టే విధించగా.. తాజాగా విచారణ పునఃప్రారంభించింది. ఈ నేపథ్యంలో సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం మరోసారి ఈడీ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసింది.

## అందుకు ముందస్తు అనుమతి తీసుకోవాల్సిందే




బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యం లో కేంద్ర ఎన్నికల కమిషన్ అక్కడి రాజకీయ పార్టీలకు కీలక ఆదేశా లు జారీచేసింది. ఎన్నికల ప్రచార ప్రకటనలకు పార్టీలు తప్పనిసరిగా ముందస్తు అనుమతులు తీసుకో వాలని సూచించింది. ఈ మేరకు మంగళవారం అన్ని పార్టీలకు మార్గదర్శకాలు ఇచ్చింది. అభ్యర్థులు సోషల్ మీడియాతో సహా ఎలక్ట్రానిక్ లేదా డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో ఏదైనా రాజకీయ ప్రకటనలను ప్రచురించడానికి లేదా ప్రసారం చేయడానికి ముందు మీడియా సర్టిఫికేషన్ తీసుకోవడం, మానిటరింగ్ కమిటీ నుంచి ముందస్తు ధ్రువీకరణ పత్రం పొందడాన్ని ఈసీ తప్పనిసరి చేసింది. రాజకీయ ప్రచారాల్లో పారదర్శకత, జవాబుదారీ తనాన్ని ప్రోత్సహించడం కోసం ఈ చర్యలు తీసుకున్నట్లు ఈసీ అధికారులు పేర్కొన్నా రు. రాజకీయ ప్రకటనల కోసం ముందస్తు ధ్రువీకరణ ప్రక్రియను పర్యవేక్షించడానికి జిల్లా, రాష్ట్రస్థాయిలో పలు మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీలను ఏర్పాటుచేసినట్లు వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన రాజకీయ పార్టీలపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం.. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన 75 రోజులలోపు ప్రచార ఖర్చుల పూర్తి వివరాలను రాజకీయ పార్టీలు సమర్పించాలని ఈసీ సూచించింది.

# మాది న్యాయబద్ధమైన కోరిక..



**న్యూఢిల్లీ :** తెలంగాణ ప్రభుత్వం ఓబీసీలకు 42% రిజర్వేషన్ తీసుకొచ్చిందని.. 42% కోసం తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన జీవో చారిత్రాత్మకమని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ప్రజల జీవితాలు బాగుపరచాలని చిత్తశుద్ధితో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. అడుగడుగున బీజేపీ, బీఆర్ఎస్ వ్యతిరేకిస్తూ వచ్చినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం ఎక్కడ వెనక్కు తగ్గలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృతంలో ముందుకు వెళ్లామని చెప్పారు. ఆర్డినెన్స్ తీసుకొచ్చి జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్లేందుకు పూర్తి వివరాలతో హైకోర్టులో వాదించామని.. కానీ రాష్ట్ర హైకోర్టు జీవో 9 పై స్టే విధించిందన్నారు. పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలకు వెళ్లాలని హైకోర్టు తీర్పు ఇవ్వడం బాధాకరమని పీసీసీ చీఫ్ అన్నారు. పూర్తి వివరాలతో హైకోర్టులో వాదించినప్పటికీ స్టే విధించారని తెలిపారు. హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం తరఫున ఎస్ఎల్పీ దాఖలు చేశామని.. సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీతో దాదాపు గంట పాటు చర్చించినట్లు చెప్పారు. అన్ని విషయాలను కూలంకుషంగా చర్చించామన్నారు. గురువారానికి (ఈనెల 16) కేసు విచారణకు వచ్చే అవకాశం ఉందని అన్నారు. హైకోర్టు పాత రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలని చెప్పిన నేపథ్యంలో బాధతో సుప్రీంకోర్టుకు వచ్చినట్లు వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం తరపున సుప్రీంకోర్టులో పిటిషన్ వేశామని.. న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నిలుపుకునే విధంగా అసెంబ్లీలో బిల్లు పెడతే అన్ని పార్టీలు మద్దతు తెలిపాయని.. కానీ ఇప్పుడు మాట మార్చి బీజేపీ, బీఆర్ఎస్ వ్యతిరేకిస్తున్నాయని మండిపడ్డారు. 42% రిజర్వేషన్లు ఎక్కడా తగ్గకుండా ముందుకు వెళ్తున్నామని.. సుప్రీంకోర్టులో న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామన్నారు. తమది న్యాయబద్ధమైన కోరిక అని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాగా.. సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీతో మహేష్ గౌడ్ ఈరోజు (మంగళవారం) భేటీ అయ్యారు. 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వం తరపున గట్టి వాదనలు వినిపించాలని సీనియర్ న్యాయవాదిని మహేష్ కుమార్ గౌడ్ కోరారు.

# కాంగ్రెస్ పాలనలో కుప్పకూలుతున్న తెలంగాణ ఆర్థిక వ్యవస్థ

-మొదటిపేజీ తరువాయి

మొదటి సారి అన్నారు. బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో సాధారణంగా వినియోగం పెరిగి, పాజిటివ్ ద్రవ్యోల్బణం అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని, కానీ, నెగిటివ్ ద్రవ్యోల్బణం నమోదు కావడం రాష్ట్ర ఆర్థిక విధానాల ఫెయిల్యూర్ అన్నారు. కేసీఆర్ పాలనలో అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ, రేవంతు రెడ్డి దుర్మార్గ పాలన, ఆర్థిక అరాచకత్వం వల్ల రాష్ట్రం ఆర్థిక తిరోగమనం వైపు పయనిస్తున్నదని మండి పడ్డారు. రేవంతు రెడ్డి ఇప్పటికైనా బుల్డోజర్ విధానాలు, ప్రతీకార రాజకీయాలు మానుకొని నీపాలనలో నానాటికి చతికిల పడిపోతున్న రాష్ట్ర ఆర్థిక వృద్ధి మీద దృష్టి సారించు.



**హామీలతో మభ్యపెట్టడం, ఆ తర్వాత మాట మార్చడమే రేవంత్ సిద్ధాంతమా..?**

గురుకులాకు గ్రీన్ ఛానెల్లో నిధులు విడుదల చేస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటలు నీటి మూటలేనా..? అని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రశ్నించారు. కమీషన్‌లు రావనే ఆయన గురుకులాలకు నిధులు కేటాయించడం లేదా..? అని విమర్శించారు. హామీలతో మభ్యపెట్టడం, ఆ తర్వాత మాట మార్చడమే రేవంత్ అనుసరిస్తున్న సిద్ధాంతమా..? అని నిలదీశారు. ఈ మేరకు హరీశ్‌రావు ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. 'రేవంత్ రెడ్డి మాటలకు, చేతలకు పొంతన ఉండదనడానికి గురుకులాలకు కేటాయించిన చాలీచాలని నిధులే ఉదాహరణ. రాష్ట్రంలోని 1024 గురుకులాలకు కేవలం రూ.60 కోట్లు కేటాయించి, గోరంతను కొండంతగా చెప్పుకోవడం సిగ్గుచేటు. రూ.12 వేల కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు ఏర్పాటు చేస్తామని ప్రచారం చేసుకుంటున్న రేవంత్ రెడ్డికి ఆరున్నర లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ బిడ్డలు చదివే గురుకులాలకు కనీసం రూ.100 కోట్లు కేటాయించే మనసు లేదా..?' అని ప్రశ్నించారు. 'కమీషన్లు రావనే గురుకులాలకు నిధులు కేటాయించడం లేదా? మీరు కేటాయించిన చాలీచాలని నిధులతో సిబ్బంది వేతనాలు, మోటార్ల మరమ్మతులు, అత్యవసర పనులు ఎలా సాధ్యం? చిత్తశుద్ధిలేని సమీక్షలతో గురుకులాలకు ఏం ప్రయోజనం? ఒకవైపు సమస్యల వలయంలో గురుకులాలు కొట్టుమిట్టాడుతుంటే తూతూమంత్రంగా సమీక్ష నిర్వహించడం దుర్మార్గం. గురుకులాలకు నిత్యావసరాలు సరఫరా చేసే కాంట్రాక్టర్లకు ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులు ఎప్పుడు చెల్లిస్తారు? పెండింగ్ లో ఉన్న మెస్ చార్జీలు, కాస్మొటిక్ ఛార్జీలు, స్టిచ్చింగ్ ఛార్జీలు ఎప్పుడిస్తారు? అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకులాలకు అద్దె బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారు? నెలలుగా పెండింగ్‌లో ఉన్న తాత్కాలిక సిబ్బంది వేతనాలు ఎప్పుడిస్తారు?' అని హరీశ్‌రావు నిలదీశారు. 'మీరు కేటాయించిన చాలీచాలని నిధులతో సమస్యలకు పరిష్కారం ఎలా చూపుతారు? గణితం ఉపాధ్యాయులను నియమిం చాలని నిన్న మెదక్ జిల్లా చేగుంట గురుకులం విద్యార్థులు రోడ్డెక్కారు? పురుగులన్నం మాకొద్దు అంటూ నిత్యం ఏదో ఒక చోట విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నారు? గురుకులాల మీద ప్రభుత్వానికి పట్టింపు ఉంటే విద్యార్థులు ఎందుకు నిరసనలు తెలియజేస్తున్నారు? బడిబాట పట్టాల్సిన విద్యార్థుల ను, ఆందోళన బాట పట్టించింది కాంగ్రెస్ ప్రభుత్వం. రేవంత్ రెడ్డీ మీ 22 నెలల పాలనలో గురుకులాల ఖ్యాతిని దిగజార్చారు. విష వలయాలుగా మార్చారు. అపఖ్యాతిని మూటగట్టుకున్నారు' అని మండిపడ్డారు. 'గ్రీన్ చానెల్లో గురుకులాలు, వసతి గృహాల బిల్లులు చెల్లిస్తామన్న మాటలు ఇంకెప్పుడు కార్యరూపం దాల్చుతాయి? ఫోటోలకు ఫోజులు ఇవ్వడం, ఏదో చేస్తున్నట్లు ప్రచారం చేసుకోవడంవల్ల గురుకులాల్లో సమస్యలు తీరవు. గురుకులాల కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు, గురుకులాల అద్దె బకాయిలు, నెలలుగా పెండింగ్‌లో ఉన్న తాత్కాలిక సిబ్బంది వేతనాలు, మెస్, కాస్మొటిక్, స్టిచ్చింగ్ ఛార్జీలు వెంటనే చెల్లించాలి. 22 నెలలుగా గురుకులాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికై అవసరమైన నిధులు విడుదల చేయాలి' అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# జూబ్లీహిల్స్‌లో ఓట్ చోరీ కలకలం




**హైదరాబాద్ :** దరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఫేక్ ఓట్ల కలకలంపై అధికారులు విచారణ జరిపారు. యూసుఫ్ గూడలోని ఒకే ఇంట్లో 43 ఓట్లు ఉన్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. దీంతో యూసుఫ్ గూడ డివిజన్ 246 బూత్ ఓటర్ జాబితాపై గందరగోళంపై అధికారులు విచారణ జరిపారు. సంస్కృతి అవెన్యూకి వచ్చిన విచారణ జరిపిన ఎన్నికల అధికారులు అపార్ట్ మెంట్ కు ఒకే ఇంటి నెంబర్ ఉండటంతో అందరికీ సేమ్ డోర్ నెంబర్ వచ్చిందని తెలిపారు.5 అంతస్తుల్లో అపార్ట్ మెంట్ ఉండగా అందులో 15 ప్లాట్స్ లో నివాసం ఉంటున్నారు. పార్లమెంట్ ఎన్నికల ఓటర్ లిస్టులోనూ ఇవే పేర్లు ఉన్నాయి. ఎవరైనా చనిపోతే మాత్రమే ఓట్లను తొలగించే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఉపఎన్నికల సమయంలో ఓటర్ లిస్టులో భారీ మార్పులకు అవకాశం తక్కువ అని అధికారులు స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు తొలి రోజు 10 నామినేషన్ల దాఖలయ్యాయి. 10మంది అభ్యర్థుల 11 సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఉపఎన్నికకు స్వతంత్ర అభ్యర్థి సిలివేరు శ్రీకాంత్ తొలి నామినేషన్ దాఖలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు నవంబర్ 11న పోలింగ్ జరగనుంది. 14న ఫలితాలు వెల్లడి కాబోతున్నాయి. ఒక అభ్యర్థి రెండు సెట్ల నామినేషన్లు వేశారు. దీంతో 11 నామినేషన్ పత్రాలు వచ్చాయి. దీనికి సంబంధించిన సమాచారం రిటర్నింగ్ అధికారి సాయిరాం ప్రకటించారు. 19, 20వ తేదీలలో సెలవులు ఉంటాయని అప్పుడు నామినేషన్లు స్వీకరించము అని చెప్పారు.21వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. 22న స్క్రూటీని ఉంటుందన్నారు. బోగస్ ఓట్ల అంశంపైనా రిటర్నింగ్ అధికారి స్పందించారు. దీనికి సంబంధించి ఎంక్వైరీ అధికారిగా యూసుఫ్ గూడ డిప్యూటీ కమిషనర్ ను పెట్టామన్నారు. ఆయన పూర్తి సమాచారాన్ని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారికి అందజేస్తారు. ఇప్పుడున్న ప్రాథమిక సమాచారం మేరకు ఇవి గతం నుంచే ఉన్న ఓట్లు, ఇప్పుడు ఉప ఎన్నిక సందర్భంగా నమోదైన ఓట్లు కావు అనేది రిటర్నింగ్ ఆఫీసర్ చెబుతున్నారు. మొదటి రోజు నామినేషన్ల ప్రక్రియ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చాలా సాఫీగా సాగింది.

**భారీగా దొంగ ఓట్లు**

దాదాపు 20వేల దొంగ ఓట్లు ఉన్నట్లు తమకు అనుమానం ఉందన్నారు. దొంగ ఓట్లతో గెలిచేందుకు కాంగ్రెస్ ప్రయత్నం చేస్తోందన్నారు. అధికార ఎమ్మెల్యేలు స్వయంగా వరల్డ్ బ్యాంక్ కి అర్జీలు పెట్టుకుంటున్నారని విమర్శించారు. దొంగ ఓట్లపై ఫిర్యాదు చేసిన కేటీఆర్.. ఎన్నికల సంఘానికి మూడు విజ్ఞప్తులు ఇచ్చారు. ఓట్ల చోరీపై వెంటనే పూర్తి స్థాయి విచారణ జరగాలని, క్షేత్రస్థాయిలో కుమ్మక్కైన అధికారులపై చర్యలు తీసుకోవాలని, నామినేషన్ ప్రక్రియ ముగిసేలోపు విచారణ పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. "రాహుల్ గాంధీ అక్కడ ఓట్ల చోరీ అని గగ్గోలు పెడుతున్నారు. తెలంగాణలో మాత్రం వారే దొంగ ఓట్లతో గెలిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. దొంగ ఓట్లపై ఆధారాలతో సహా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాం. విచారణ కోరాం.కాంగ్రెస్ పార్టీ 20 వేల వరకు దొంగ ఓట్ల కోసం ప్రణాళికలు రచించింది. నియోజకవర్గంలో ఒక ఇంట్లో 250 ఓట్లు, మరో ఇంట్లో 180, ఇంకొక ఇంట్లో 80, మరొక ఇంట్లో 90 ఓట్లు ఉన్నాయి. ఒక ఇంట్లో 24 ఓట్లు ఉన్నాయి. తనిఖీకి వెళ్లినప్పుడు వారంతా ఎవరో తనకు తెలియదని ఇంటి యజమాని చెప్పారు. అక్కడికి వెళ్లి చూస్తే అవన్నీ దొంగ ఓట్లు అని తేలింది" అని కేటీఆర్ అన్నారు.

## సుప్రీం కోర్టు మెట్లెక్కిన సర్కార్

-మొదటిపేజీ తరువాయి

రిజర్వేషన్లు అంతకుమించి ఇవ్వొచ్చని సుప్రీంకోర్టు 'ఇందిరా సాహ్నీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా', 'జనహిత్ అభియాన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా' కేసుల్లో స్పష్టంగా పేర్కొన్న విషయాన్ని తెలంగాణ ప్రభుత్వం తమ పిటిషన్లో పేర్కొంది.తెలంగాణ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల అమలు కోసం అవసరమైన ట్రిపుల్ టెస్ట్ ప్రక్రియను కూడా పాటించినట్లు తెలిపింది. గతంలో మహారాష్ట్రలో జరిగిన వికాస్ కిషన్‌రావ్ గవ్లీ కేసులో సుప్రీంకోర్టు ఈ విధానాన్ని స్పష్టంగా వివరించిందని పిటిషన్‌లో ప్రస్తావించారు. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించే ముందు తెలంగాణ ప్రభుత్వం సమగ్ర, శాస్త్రీయ అధ్యయనం జరిపిందని తెలిపింది. 2024?25లో నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల ఆధారిత సర్వే ప్రకారం రాష్ట్రంలో 56.33 శాతం బీసీ జనాభా ఉంది. దాని ఆధారంగా రిజర్వేషన్లను 42% గా నిర్ణయించినట్లు వివరించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 342-ఎ(3) కింద రాష్ట్రాలకు ఉన్న అధికారాల ప్రకారం కసరత్తు చేసి నిర్ణయం తీసుకున్నాం. ఇలాంటి అధ్యయనాన్ని సుప్రీంకోర్టు 'రాహుల్ రమేశ్ వాఘ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర' కేసులో సమర్థించిందని తెలంగాణ ప్రభుత్వం వెల్లడించింది. సమగ్ర సర్వే ఆధారంగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి వెంకటేశ్వరరావు నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసి సర్వే డేటాను విశ్లేషించామని తెలిపింది. ఆ కమిషన్ చేసిన సిఫార్సుల తరువాతే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ల కల్పనకు ఆమోదం తెలిపినట్లు సుప్రీంకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. తెలంగాణ బీసీ రిజర్వేషన్ల బిల్లు - 2025ను మార్చి 17, 18 తేదీల్లో శాసనసభ, శాసనమండలిలో ఏకగ్రీవంగా ఆమోదించిన తరువాతే తెలంగాణ గవర్నర్ ఆమోదానికి పంపినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

**హైకోర్టు తీర్పుపై సుప్రీం ఏమంటుందో..**

రిజర్వేషన్లు 50 శాతాం పరిమితి అనేది రాజ్యాంగ ప్రకారం కాదని, కేవలం సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం అని తెలిపింది. పరిస్థితుల ఆధారంగా రిజర్వేషన్ల పరిమితి పెంపునకు అవకాశం ఉంది. కొన్ని సందర్భాల్లో సడలింపు ఇవ్వాలి. కనుక దీన్ని ప్రత్యేక కేసుగా భావించాలని.. జనహిత్ అభియాన్ కేసు తీర్పులో ఈ అంశాన్ని పేర్కొన్నారు. అది దృష్టిలో ఉంచుకుని జీవో9 జారీ చేసినట్లు సుప్రీంకోర్టుకు తెలంగాణ సర్కార్ తెలిపింది. కనుక హైకోర్టు స్టే ఎత్తివేసి.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించుకునేలా అనుమతి ఇవ్వాలని పిటిషన్లో కోరింది.


## ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం మీనాక్షి నటరాజన్



**హైదరాబాద్:** సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పనిచేస్తున్నారని ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని చెప్పారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక నేపథ్యంలో వెంగళరావునగర్‌లో నిర్వహించిన కాంగ్రెస్ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తోందన్నారు. ఎన్నికల చివరి రోజు వరకు కష్టపడాలని కార్యకర్తలకు సూచించారు. పోలింగ్ కేంద్రాల వారీగా మెరుగైన ఫలితాలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వివేక్, పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఆ టీచర్ల నియామక పరీక్ష చెల్లదు

-మొదటిపేజీ తరువాయి



కిందికే వస్తుందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ సంవత్సరం ఏప్రిల్ 21న హైకోర్టు సూచించినట్లుగానే నియామకాల కోసం మళ్లీ తాజాగా తెలుగు, ఆంగ్ల భాషల్లో పరీక్ష నిర్వహించాలని తెలిపింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ రెసిడెన్షియల్? ఎడ్యుకేషనల్? ఇన్?స్టిట్యూషన్స్ రిక్రూట్‌మెంట్ బోర్డు దాఖలు చేసిన పిటిషన్?ను జస్టిస్? జె.కె మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం కొట్టేసింది. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు వెలువరించింది.

**అధికారులు స్పందించకపోవడంతో హైకోర్టుకు**

2023 ఆగస్టు 1న నిర్వహించిన పరీక్షను ఆంగ్లంలో మాత్రమే నిర్వహించడంపై కొందరు విద్యార్థులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనికి సంబంధిత అధికారులు స్పందించకపోవడంతో హైకోర్టును ఆశ్రయించారు. విచారించిన హైకోర్టు ఏకసభ్య ధర్మాసనం బోర్డు వైఖరిని తప్పుబట్టింది. దీంతో ఆ పరీక్ష రద్దు చేసి మళ్లీ తెలుగు, ఆంగ్ల భాషల్లో నిర్వహించాలని 2024 ఏప్రిల్? 4న ఆదేశించింది. ఆ తీర్పును సవాల్? చేస్తూ బోర్డు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది.

**రెండు తీర్పులను సవాల్ చేస్తూ**

డివిజన్ బెంచ్ కూడా ఆ తీర్పును సమర్థిస్తూ 2025 ఏప్రిల్? 21న ఉత్తర్వులు జారీ చేసింది. నోటిఫికేషన్ నెం.07/2023ను ఉల్లంఘించకుండా సాధ్యమైనంత త్వరగా మళ్లీ పరీక్ష నిర్వహించాలని నిర్దేశించింది. ఆ రెండు తీర్పులను సవాల్? చేస్తూ బోర్డు ఈ ఏడాది జులై 26న సుప్రీంకోర్టులో పిటిషన్? దాఖలు చేసింది. సోమవారం బోర్డు తరఫున హాజరైన సీనియర్? న్యాయవాది గౌరవ్? అగర్వాల్? వాదనలు వినిపించారు. ఈ నియామక పరీక్షలో అర్హత సాధించని అభ్యర్థులు ఫలితాలు వెల్లడించిన తర్వాత నోటిఫికేషన్?ను సవాల్? చేశారని, అందువల్ల పరీక్ష వాదనలను పరిగణనలోకి తీసుకోరాదని కోరారు. 88 ఖాళీల ఉండగా, 5000 మంది అభ్యర్థులు పరీక్ష రాశారని, ఆ ఫలితాలు ఇప్పటికే వెల్లడయ్యాయని, మళ్లీ పరీక్ష నిర్వహిస్తే అర్హత సాధించిన అభ్యర్థులకు ఇబ్బందులు ఎదురవుతాయని కోర్టు దృష్టికి తెచ్చారు.

**కోర్టుకు వెళ్లిన 9 మంది అభ్యర్థులు**

ఈ పరీక్ష రాసిన వారిలో కేవలం 9 మంది అభ్యర్థులు మాత్రమే కోర్టుకు వెళ్లారని, వారికి మాత్రమే రెండు భాషల్లో పరీక్ష నిర్వహిస్తామని, అందుకు అనుమతించాలని కోరారు. ఈ వాదనలతో జస్టిస్? జె.కె మహిశ్వరి విభేదించారు. 'నియామక ప్రకటనలోని అంశాలను ఉల్లంఘించారు. ఆ వాదనలు చెల్లుబాటు కావ'ని స్పష్టం చేస్తూ పిటిషన్?ను కొట్టేశారు. మళ్లీ పరీక్ష నిర్వహించేందుకు అయ్యే ఖర్చులన్నీ తప్పు చేసిన అధికారి నుంచి రాబట్టాల్సి ఉంటుందని ఈ సందర్భంగా న్యాయమూర్తి వ్యాఖ్యానించారు.

# సంపాదకీయం

## భారత ఆర్థిక పునాది గ్రామీణ మహిళల కృషి


ప్రతి సంవత్సరం అక్టోబర్ 15వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ గ్రామీణ మహిళల దినోత్సవంగా జరుపుకుంటారు. ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశం ప్రపంచ ఆహార భద్రత, పేదరిక నిర్మూలన, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణ ఆర్థికాభివృద్ధి వంటి రంగాలలో గ్రామీణ మహిళలు పోషిస్తున్న కీలకమైన పాత్రను గుర్తించి వారికి గౌరవం తెలపడం. గ్రామీణ మహిళలు ప్రపంచ సమాజం నిర్మాణానికి కనిపించని స్థంభాలు. వారి కష్టపడి చేసిన శ్రమ, సహన శక్తి, అంకితభావం వల్లే అనేక కుటుంబాలు, సమాజాలు, దేశాల ఆర్థిక వ్యవస్థలు బలపడుతున్నాయి. ఈ దినోత్సవ ఆలోచన 1995లో బీజింగ్‌లో జరిగిన ఐక్యరాజ్య సమితి నాల్గవ మహిళా సమ్మేళనంలో పుట్టింది. అక్కడ గ్రామీణ మహిళల శ్రమకు తగిన గుర్తింపు లభించడం లేదని, వారిపై సామాజిక–ఆర్థిక వివక్ష కొనసాగుతోందని గమనించిన పౌర సమాజ సంస్థలు "గ్రామీణ మహిళల కోసం ప్రత్యేక దినోత్సవం" ఏర్పాటు చేయాలని ప్రతిపాదించాయి. ఆ ఆలోచనను ఐక్యరాజ్య సమితి సమర్థించి, 2007 డిసెంబర్ 18న తీర్మానం 62/136 ద్వారా అక్టోబర్ 15ను అధికారికంగా "అంతర్జాతీయ గ్రామీణ మహిళల దినోత్సవం"గా ప్రకటించింది. 2008 నుండి ఈ దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నారు. ప్రపంచ జనాభాలో దాదాపు 22 శాతం గ్రామీణ మహిళలే. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న శ్రామిక శక్తిలో సుమారు 40 శాతం మహిళలే ఉన్నారు. యునైటెడ్ నేషన్స్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ అంచనాల ప్రకారం ప్రపంచ ఆహార ఉత్పత్తిలో మహిళల వాటా సుమారు 43 శాతం. వారు విత్తనం వేసే దశ నుంచి పంటను మార్కెట్‌కు చేరవేసే వరకు ప్రతి దశలోనూ కీలకమైన పాత్ర పోషిస్తున్నారు. భారతదేశ పరిస్థితిని పరిశీలిస్తే, గ్రామీణ మహిళల జీవన గాథ అనేది శ్రమ, సహనము, అంకిత భావము యొక్క ప్రతిరూపం. దేశ జనాభాలో సగానికి పైగా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నవారు, వారిలో సుమారు 80 శాతం మహిళలు వ్యవసాయం, పశుపోషణ, గృహ పరిశ్రమలు, కూలి పనుల్లో నిమగ్నమై ఉన్నారు. భారత వ్యవసాయ రంగంలో మహిళల ప్రత్యక్ష శ్రామిక భాగస్వామ్యం 65 నుంచి 70 శాతం వరకు ఉంటుందని అంచనా. అయినప్పటికీ భూమి యాజమాన్యం విషయంలో మహిళల హక్కులు చాలా తక్కువ. దేశవ్యాప్తంగా రైతు కుటుంబాల్లో భూమి యాజమాన్యం ఉన్న మహిళల శాతం కేవలం 13 శాతం మాత్రమే. అంటే, భూమిపై శ్రమించే మహిళకు యాజమాన్య హక్కు లేకపోవడం, ఆమె సామాజిక–ఆర్థిక స్థితిని బలహీన పరుస్తోంది. 1990ల చివర్లో ప్రారంభమైన స్వయం సహాయక బృందాల ఉద్యమం గ్రామీణ మహిళల జీవితంలో విప్లవాత్మక మార్పులు తెచ్చింది. ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రారంభమైన ఐఔజ=ూ (ఐవజవశ్రీశిజూఎవత్ శీట ఔశీఎవఅ ఖఅఎ జప్త్రఅశ్రీనతీవఅ ఱఅ =బత్శుశ్రీ ాతీమ్శుం) పథకం ఆధారంగా ఏర్పడిన ఈ బృందాలు దేశ వ్యాప్తంగా మహిళల సాధికారతకు దారి తీశాయి. ప్రస్తుతం నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్ గణాంకాల ప్రకారం దేశ వ్యాప్తంగా 80 లక్షలకు పైగా స్వయం సహాయక బృందాలు పనిచేస్తున్నాయి. వీటిలో 1.2 కోట్లకు పైగా మహిళలు సభ్యులుగా ఉన్నారు. ఈ బృందాల ద్వారా 14 కోట్లకు పైగా మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేస్తున్నారు. ప్రతి బృందం సగటున రూ. 1.5 లక్షల వరకు లావాదేవీలు నిర్వహిస్తోంది. ఈ బృందాల ద్వారా మహిళల్లో పొదుపు, ఆర్థిక అవగాహన, చిన్న వ్యాపార నిర్వహణా నైపుణ్యాలు, సమూహ శక్తి పెంపొందాయి. ఈ స్వయం సహాయక బృందాలు గ్రామీణ మహిళల జీవితానికి కొత్త దిశను చూపిన సామాజిక ఆర్థిక విప్లవం అని చెప్పవచ్చు.అయినప్పటికీ గ్రామీణ మహిళల ఎదుగుదల ఇంకా అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. భూమి యాజమాన్యం లోపం, తక్కువ వేతనాలు, విద్యా–ఆరోగ్య సదుపాయాల కొరత, సాంకేతిక పరిజ్ఞానానికి దూరంగా ఉండడం, సామాజిక బంధనాలు, కుటుంబ ఆర్థిక నియంత్రణ వ్యవస్థల్లో ప్రాతినిధ్యం లేకపోవడం వంటి అంశాలు వారి పురోగతికి అడ్డంకిగా నిలుస్తున్నాయి. కుటుంబంలోనూ సమాజంలోనూ నిర్ణయాధికార వ్యవస్థల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగడం అత్యవసరమైంది. వాతావరణ మార్పులు కూడా గ్రామీణ మహిళల జీవితాన్ని ప్రభావితం చేస్తున్నాయి. వర్షాభావం, భూసార క్షీణత, నీటి కొరత, వనరుల తగ్గుదల వంటి పరిస్థితుల్లో కూడా వారు కుటుంబ స్థిరత్వాన్ని కాపాడుతూ వ్యవసాయం, పశుపోషణ, నీటి సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారు. వారు సహజ వనరుల సంరక్షకులు, పర్యావరణ రక్షకులు, జీవన ధార యొక్క కాపాడు వారిగా నిలుస్తున్నారు. ప్రతి సంవత్సరం యునైటెడ్ నేషన్స్, ఖీూూ, ×ఖీూణ, ఖచీ ఔశీఎవఅ వంటి అంతర్జాతీయ సంస్థలు ఈ దినోత్సవాన్ని ఒక నిర్దిష్ట అంశంతో నిర్వహిస్తాయి. 2025 సంవత్సరానికి ఐక్యరాజ్యసమితి ప్రతిపాదించిన థీమ్..."సుస్థిర భవిష్యత్తు కోసం గ్రామీణ మహిళల శక్తి". ఈ అంశం ద్వారా మహిళల పర్యావరణ అవగాహన, సుస్థిర వ్యవసాయ విధానాలు, నీటి వనరుల సంరక్షణ, వాతావరణ మార్పులకు ప్రతిఘటన వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఖీూూ నివేదిక ప్రకారం మహిళలకు పురుషులతో సమాన అవకాశాలు కల్పిస్తే ప్రపంచ ఆహార లోపం 17 శాతం వరకు తగ్గవచ్చని అంచనా. ఇది మహిళల సాధికారత ఎంతమాత్రం ఆర్థికమే కాకుండా ప్రపంచ ఆహార భద్రతకు కూడా దోహద పడుతుందో స్పష్టంగా తెలియ జేస్తుంది. గ్రామీణ మహిళల శక్తివంతీకరణ అంటే కేవలం లింగ సమానత్వం కోసం చేసే పోరాటం కాదుబీ అది ప్రపంచ పేదరిక నిర్మూలన, పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక స్వావలంబన దిశగా తీసుకెళ్లే సార్వత్రిక ఉద్యమం. గ్రామీణ మహిళ ఒక నిశ్శబ్ద విప్లవ కారిణి. ఆమె చేతుల్లోనే కుటుంబ స్థిరత్వం, సమాజ అభివృద్ధి, దేశ సమృద్ధి నిక్షిప్తమై ఉంది. ఆమె శ్రమతో పంట పండుతుంది, ఆమె సహనంతో కుటుంబం నిలుస్తుంది, ఆమె జ్ఞానంతో సమాజం ముందుకు సాగుతుంది. "అంతర్జాతీయ గ్రామీణ మహిళల దినోత్సవం" మనకు గుర్తు చేస్తుంది ు ఆమెను గౌరవించడం అంటే దేశాన్ని గౌరవించడం, ఆమెను శక్తివంతం చేయడం అంటే ప్రపంచాన్ని సుస్థిరంగా మార్చడం.

# దృష్టి లేని సమాజాన్ని మార్చుకుందాం

ప్రపంచ మానవ సమాజం యొక్క నైతికత, మానవత, అ సాంస్కృతిక విలువలు ఏ స్థాయిలో ఉన్నాయో అంచనా వేసేఅఅది సమాజం దివ్యాంగుల పట్ల చూపించే దృక్పథం ద్వారానేఅ. చూపు లేని వారికి దిశ చూపించే, చీకటిలో వెలుగులు నింపే మనసు కలిగి ఉండడం మానవ సమాజం యొక్క పరిపక్వతకు గుర్తు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 15వ తేదీని ప్రపంచ వ్యాప్తంగా "అంతర్జాతీయ అంధుల ఆసరా దినం"గా జరుపుకోవడం కూడా ఈ సార్థకమైన అవగాహనకు ప్రతీక. ఈ దినం కేవలం దృష్టి లేనివారిని స్మరించుకునే కార్యక్రమం మాత్రమే కాదు, సమాజం తన ఆలోచనా దిశను పరిశీలించుకునే ఆత్మ పరిశీలన దినం కూడా. దృష్టి లోప వ్యక్తుల పట్ల అవగాహన, గౌరవం, సమాన హక్కులు కల్పించే కట్టుబాటు మనందరిలో పెరగడం దీని ప్రధాన ఉద్దేశం. ఈ దినం పుట్టుకకు ప్రేరణగా నిలిచినది ఫ్రాన్స్‌కు చెందిన అంధ విద్యావేత్త లూయీ బ్రెయిల్. 1809లో జన్మించిన అతను బాల్యంలో జరిగిన ప్రమాదం వల్ల చూపును కోల్పోయినా, తన జీవితాన్ని చీకటిలో గడపలేదుబీ ఇతరులకు వెలుగు పంచే మార్గం సృష్టించాడు. 1824లో ఆయన రూపొందించిన "బ్రెయిల్ లిపి" ప్రపంచ వ్యాప్తంగా అంధుల విద్యకు కొత్త యుగాన్ని తెచ్చింది. ఈ లిపి ద్వారా అంధులు చదవడం, రాయడం, ఆలోచించడం, సృజన చేయడం సాధ్యమైంది. మానవ జాతికి ఆయన చేసిన ఈ విశిష్ట కృషిని స్మరించేందుకు అక్టోబర్ 15ను అంతర్జాతీయ అంధుల దినంగా గుర్తించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ తాజా నివేదికల ప్రకారం, ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సుమారు 4.3 కోట్ల మంది పూర్తిగా దృష్టి కోల్పోయినవారు, మరో 29 కోట్ల మంది కొంతమేర దృష్టి లోపంతో బాధ పడుతున్న వారు ఉన్నారు. వీరిలో 80 శాతం మంది అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనే నివసిస్తున్నారు. భారతదేశంలో దృష్టి లోపితుల సంఖ్య సుమారు 1.2 కోట్లకు పైగాగా నమోదైంది. వీరిలో సగానికి పైగా మంది పేదరికం, పోషకాహార లోపం, కంటి సంరక్షణలో నిర్లక్ష్యం, సమయానికి చికిత్స లభించకపోవడం వల్లే చూపును కోల్పోయారు. అంధత్వం అనేది కేవలం శారీరక లోపం కాదుబీ అది సామాజిక, ఆర్థిక వెనుకబాటు తనానికి ప్రతిబింబం. కాబట్టి సమాజం దీనిని కరుణతో కాదు, బాధ్యతతో చూడాలి. దృష్టి లేని వ్యక్తికి తెల్ల బాస్టన్ అనేది కేవలం దారితప్పకుండా నడిపే పరికరం మాత్రమే కాదుబీ అది ఆత్మగౌరవానికి, స్వాతంత్ర్యానికి, సమాజంలో తన స్థానాన్ని నిరూపించుకునే గుర్తుకి చిహ్నం. అందుకే ఈ దినాన్ని "వైట్ కేన్ సేఫ్టీ డే"గా కూడా పిలుస్తారు. ఆ తెల్ల కర్రలో అంధుల ఆత్మవిశ్వాసం దాగి ఉందిబీ దానిని గౌరవించడం అంటే వారి వ్యక్తిత్వాన్ని గౌరవించడం. భారతదేశం స్వాతంత్ర్యం తర్వాత అంధుల విద్య, ఉపాధి, పునరావాసం కోసం ఎన్నో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. 1947లో స్థాపితమైన "నేషనల్ అసోసియేషన్ ఫర్ ది బ్లైండ్" అంధ విద్యార్థుల విద్యా హక్కుల కోసం కీలక పాత్ర పోషించింది. అనంతరం "బ్రెయిల్ ప్రెస్", "బ్లైండ్ స్కూల్స్", "వృత్తి శిక్షణా కేంద్రాలు", "బ్రెయిల్ గ్రంథాలయాలు" స్థాపించ బడ్డాయి. 1995లో ప్రభుత్వం ఆమోదించిన ౹వతీంశీఅం ఒఱ్ష ఐఱయఎఅశ్రీఉఱవం ాఞ' అంధులు సహా దివ్యాంగులకు సమాన అవకాశాలు, విద్య, ఉపాధి, సామాజిక రక్షణ హక్కులను కల్పించింది. 2016లో అది విస్తరించి '=ఱస్త్రష్ట్రం శీట ౹వతీంశీఅం ఒఱ్ష ఐఱయఎఅశ్రీఉఱవం ాఞ' గా మారి మరింత సమగ్ర హక్కులు నిర్ధారించింది. భారత రాజ్యాంగంలోని 41వ మరియు 46వ ఆర్టికల్స్ ప్రకారం దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్రం బాధ్యత వహించాలి. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'ూఎఎవంఅఎశ్రీవ ×అఎఱు ఝఎజూఝఅస్త్రఅ' ద్వారా రవాణా, రహదారులు, భవనాలు, కార్యాలయాలు, విద్యాసంస్థలు అంధులకు సౌకర్యవంతంగా ఉండేలా మార్పులు జరుగుతున్నాయి. 'ాబస్త్రఝఎఝ దీష్ట్రఝతీఫ్ ాఎప్త్రఅఝఅ' ద్వారా సాంకేతిక సాయ పరికరాలు, డిజిటల్ పాఠ్య పుస్తకాలు, వాయిస్ సాఫ్ట్‌వేర్‌లు అందుబాటులోకి వచ్చాయి. దృష్టి లేనివారు ప్రతిభ లేనివారు కాదు. వారు చీకటిని ఛేదించే జ్ఞానమయులుగా నిలిచారు. అమెరికాకు చెందిన హెలెన్ కెల్లర్ అంధత్వం, చెవిటితనం, మూగతను అధిగమించి మానవహక్కుల యోధురాలిగా నిలిచింది. స్టీవీ వండర్, రే చార్ల్స్ వంటి సంగీత మేధావులు ప్రపంచాన్ని తమ స్వరంతో కదిలించారు. భారతదేశంలో సురదాస్, గోరఖ్‌పూర్ రామ్‌లాల్ శర్మ, గజల్ గాయకుడు రవి కిరణ్ లాంటి వారు అంధుల ప్రతిభకు నిలువెత్తు ఉదాహరణలు. వారి జీవితం మనకు స్ఫూర్తి, సంకల్ప బలం, ఆత్మవిశ్వాసం నేర్పుతుంది. దృష్టి లోపితుల సమస్యలు కేవలం శారీరక పరిమితి కాదుబీ అవి సామాజిక నిర్మాణంలోని లోపాల ప్రతిఫలాలు. విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాల్లో సమాన అవకాశాల కొరత, గ్రామీణ ప్రాంతాల్లో సౌకర్యాల లేమి, మరియు సమాజం చూపించే దూరదృష్టి లేకపోవడమే వారి అసలైన అంధత్వానికి కారణం. ఈ నేపథ్యంలో దృష్టి లేని వారికి చూపునివ్వడం కంటే చూపు ఉన్నవారికి దృష్టి ఇవ్వడం అత్యవసరం. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా ప్రకారం ప్రతి ఐదుగురిలో ఒకరు జీవితంలో ఏదో దశలో దృష్టి లోపాన్ని ఎదుర్కొంటారని పేర్కొంది. అందువల్ల కంటి సంరక్షణ, ఆరోగ్య అవగాహన, పోషకాహారంపై శ్రద్ధ, మరియు సమయానికి వైద్య పరీక్షల ద్వారా అంధత్వాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. Vision 2020 - The Right to Sight అనే అంతర్జాతీయ ఉద్యమం ఈ లక్ష్యంతోనే ప్రారంభమైంది. భారత ప్రభుత్వం కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమై National Programme for Control of Blindnessµ ద్వారా కంటి వ్యాధుల నిరోధక చర్యలను చేపడుతోంది. అంధుల పట్ల సమాజం తన బాధ్యతను గుర్తించాలి. వారిని కరుణతో చూడక, గౌరవంతో ఆహ్వానించాలి. పాఠశాలలు, కార్యాలయాలు, రవాణా వాహనాలు, వెబ్‌సైట్లు అంధులకు సులభ సాధ్యంగా ఉండే విధంగా రూపకల్పన కావాలి. సమాజం వారిని భారంగా కాక, శక్తిగా చూడగలిగితేనే నిజమైన సమానత్వం సాకారమవుతుంది. అక్టోబర్ 15 కేవలం ఒక తేదీ కాదుబీ అది మన అంతరంగంలోని చీకటిని తొలగించే పిలుపు. చూపు లేనివారి జీవితాల్లో వెలుగు తెచ్చేది కళ్ళు కాదు – మన మనసు. మన దృష్టి లోపితుల పట్ల ఉన్న దృష్టికోణం మారితేనే వారికీ, మనకీ వెలుగు ప్రసరిస్తుంది. ఈ దినం మనకు చెబుతుంది – అంధులు దయార్థులు కాదు, దారితీసే దీపాలు. వారిని అర్థం చేసుకోవడం అంటే మానవత్వాన్ని అర్థం చేసుకోవడం.

# మెసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా

'లీడ్ ఇండియా' అంటూ యువతను దేశాభివృద్ధి మహాయజ్ఞంలో పాలు పంచుకోవాలని పిలుపును ఇచ్చిన మన ప్రియతమ ఏ. పి. జె. అబ్దుల్ కలాం భరతమాత ముద్దు బిడ్డగా జాతి గౌరవాన్ని అంతర్జాతీయ వేదికల మీద చాటి చెప్పి అనన్య సామాన్యడు, మేరునగ ధీరుడు, అనితరసాధ్య ఘనుడు. భారత 11వ రాష్ట్రపతిగా (2002–07) విశిష్ట సేవలందించి 'పీపుల్స్ ప్రెసిడెంట్'గా ప్రజల గుండెల్లో చెరగని ముద్రను వేసిన అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలాం 15 అక్టోబర్ 1931న ప్రముఖ దక్షిణ భారత తీర్థ స్థలం రామేశ్వరం పట్టణంలో పేద తమిళ ముస్లిమ్ కుటుంబంలో ఆశియమ్మ – జైనులబ్దీన్ దంపతులకు జన్మించారు. రామేశ్వరంలో పాఠశాల విద్య, తిరుచురాపల్లి సెయింట్ జోసెఫ్ కాలేజీలో భౌతిక శాస్త్రం (1954), మద్రాస్ యంఐటిలో ఏరోస్పేస్ ఇంజనీరింగ్ (1960) పట్టాలు పొందారు. అతి సాధారణ విద్యార్థి దశ నుంచి అసాధారణ మేధావిగా కలాం ఎదిగిన క్రమం విలక్షణం, ఆశ్చర్యకరం. నాలుగు దశాబ్దాల ఉద్యోగపర్వంలో ఏరోస్పేస్ సైంటిస్ట్‌గా, సైన్స్ అడ్మినిస్ట్రేటర్‌గా విలక్షణ సేవలందించే క్రమంలో డిఆర్‌డిఓ (డిఫెన్స్ రీసర్చ్ అండ్ డెవలంప్‌మెంట్ ఆర్గనైజేషన్), ఇస్రో (ఇండియన్ స్పేస్ రీసర్చ్ ఆర్గనైజేషన్) సంస్థల్లో పరిపాలనాదక్షుడిగా, మిలటరీ మెసైల్ రూపశిల్పిగా తన సత్తా చాటి 'మెసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా కీర్తించబడ్డారు. ప్రధాని ముఖ్య వైజ్ఞానిక శాస్త్ర సలహాదారుగా, డిఆర్‌డిఓ సెక్రటరీగా 1992 నుంచి 1999 వరకు పని చేశారు. స్వావలంభన దిశగా భారతదేశాన్ని న్యూక్లియర్ ఎనర్జీ కలిగిన దేశంగా నిలపటానికి 1998లో పోక్రాన్–? పరీక్షలను పర్యవేక్షించి ప్రజల చేత జేజేలు అందుకున్నారు. భారత వాయు సేనలో ఫైటర్ పైలెట్‌గా పని చేయాలనుకున్న కలాం ఏరోస్పేస్ శాస్త్రజ్ఞుడిగా ఎవరికీ అందనంత ఎత్తుకు ఎదిగారు. ఇంజనీర్, సైంటిస్ట్, రచయిత, ఆచార్యులు, యువత ఆరాధ్య దైవం, ఆదర్శ రాజకీయవేత్త, యువతకు మార్గదర్శిగా బహుముఖీన ప్రతిభ కలిగిన అబ్దుల్ కలాం బోధనలు అనితరసాధ్యాలు. నేను చేయగలననే దృఢ సంకల్పమే విజయాలను అందిస్తుందని, ఎవరి తలరాతను వారే లిఖించుకోవాలని, నిజాయితీగల హృదయంతోనే అసలైన ఆకర్షణీయ వ్యక్తిత్వం వ్యక్తం అవుతుందని బోధనలు చేశారు. 'ఉన్నత కలలు కనండి, సాకారానికి కఠోర సాధన చేయండి' అంటూ నినదించిన కలాం జీవితం తెరిచిన పుస్తకం, యువతకు మార్గదర్శకం. పడవలు నడిపే వృత్తిలో పేరుగాంచిన కలాం కుటుంబం, వ్యాపారంలో నష్టం రావడంతో కష్టాల కడలిలో పట్టుదలతో చదువులను



కొనసాగిస్తూ, పేపర్ బాయ్‌గా పని చేస్తూ, ఏరోస్పేస్ ఇంజనీరింగ్‌ను పూర్తి చేయగలగడం నేటి యువతకు ప్రేరణాత్మకం. ఉద్యోగిగా తన సీనియర్స్ డా: విక్రమ్ సారాభాయ్, ఆచార్య సతీష్ ధవన్, డా: బ్రహ్మ ప్రకాశ్ లాంటి దిగ్గజాల వద్ద నాయకత్వ పటిమను, అంతరిక్ష శాస్త్రసాంకేతిక మెలకువలను నేర్చుకున్నారు. 1969లో ఇస్రోకు బదిలీ అయిన కలాం నేతృత్వంలో భారత తొలి స్వదేశీ పరిజ్ఞానంతో 'సాటలైట్ లాంచింగ్ వెహికిల్ (యస్‌యల్‌వి–3')ను రూపొందించుటలో విజయం సాధించారు. 1970–90ల మధ్య పియస్‌యల్‌వి (పోలార్ సాటలైట్ లాంచింగ్ వెహికిల్)తో పాటుగా యస్‌యల్‌వి–3లను అభివృద్ధి చేయుటలో ప్రధాన భూమికను నిర్వహించారు. 'బాలిస్టిక్ మెసైల్' టెక్నాలజీతో 'ప్రాజెక్ట్ డెవిల్', 'ప్రాజెక్ట్ వాలియంట్'లను రూపొందించడంలో మార్గదర్శనం చేశారు. ఇంటిగ్రేటెడ్ గైడెడ్ మెసైల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఐజియండిపి) ద్వారా కలాం చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా ? 3.88 బిలియన్ పెట్టుబడితో పరిశోధనలు కొనసాగించారు. 'అగ్ని', 'పృథ్వి'మెసైల్‌లను విజయవంతంగా నిర్మించగలిగారు. 1998లో చవకైన 'కలాం–రాజు కరోనరీ స్టంట్'ను, 2012లో 'కలాం–రాజు టాబ్లెట్' హెల్త్‌కేర్ కంప్యూటర్‌ను రూపొందించారు. టెక్నాలజీ సహాయంతో ఆర్థిక, వ్యవసాయ, ఆరోగ్య, విద్యారంగాలను పరిపుష్టం చేయవచ్చని గట్టిగా నమ్మిన కలాం ముందు చూపు అద్వితీయం. 'జననం సాధారణమే కావచ్చు, మరణం మాత్రం చరిత్ర సృష్టించేదిగా ఉండాలని' ఉద్బోధించారు. 25 జూలై 2002న రాష్ట్రపతి పదవిని చేపట్టి భారత తొలి పౌరుడిగా 'ప్రజా రాష్ట్రపతి'గా పేరు తెచ్చుకున్నారు. భారత అత్యుత్తమ 'భారత రత్న'ఆవార్డు పొందిన ఏకైక తొలి సైంటిస్ట్, బాచిలర్ కలాం అనంతరం రాష్ట్రపతిగా విశిష్ట సేవలు అందించారు. రాష్ట్రపతిగా పదవీ విరమణ చేసిన అనంతరం అబ్దుల్ కలాం 'లీడ్ ఇండియా – 2020' ఉద్యమాన్ని ప్రారంభించి ఐదేళ్ళలో 5 లక్షల యువతకు మార్గదర్శకం చేయాలనే లక్ష్యాన్ని ఛేదించుటకు కృషి చేశారు. నేటికీ కలాం స్థాపించిన 'లీడ్ ఇండియా ఫౌండేషన్' అనబడే 2వ స్వాతంత్ర్య ఉద్యమాన్ని తన అభిమానులు 'లీడ్ ఇండియా నేషనల్ క్లబ్స్' వేదికగా యువతను సన్మార్గంలో నిలిపే "లీడ్ ఇండియా మిషన్ – 2047" వేదికగా పలు అసమాన్య సేవలను నిరంతరం కొనసాగించడం హర్షదాయకం. అనేక అగ్ర విద్యాసంస్థలు ఐఐయం, ఐఐయస్‌సి, ఐఐటి, బిహెచ్‌యు, అన్నా విశ్వవిద్యాలయాలకు విజిటింగ్ ప్రొఫెసర్‌గా అమూల్య సేవలు, అనుభవసారాలు అందజేశారు. తన జీవితకాలంలో 40కి పైగా విశ్వవిద్యాలయాల నుంచి గౌరవ డాక్టరేట్లు అందుకోగలిగారు. అత్యుత్తమ పౌర పురస్కారం భారత రత్నతో పాటు పద్మవిభూషణ్, పద్మ భూషన్, ఇందిరా గాంధీ జాతీయ సమైక్యత ఆవార్డు, వీర సావర్కర్, శస్త్ర రామానుజన్, వాన్ బ్రాన్ లాంటి పలు ఆవార్డులతో సన్మానాలు అందుకున్నారు. తన అనుభవాలను, ఆలోచనలను భవిష్యత్ తరాలకు అందించాలనే సదుద్దేశ్యంతో 'వింగ్స్ ఆఫ్ ఫైర్', 'ఇండియా–2020', 'ఇగ్నైటెడ్ మైండ్స్', 'ఇండామిటబుల్ స్పిరుట్స్' లాంటి పలు పుస్తకాలు రచించారు. 26 జూలై 2015న ఐఐయం, షిల్లాంగ్‌లో విద్యార్థి యువతతో ముచ్చటిస్తూనే 83వ ఏట తుది శ్వాస విడిచిన ఏ. పి. జె. అబ్దుల్ కలాం జీవితం ఆసాంతం అనుసరణీయం, సదా స్మరణీయం. బలమైన విజయకాంక్షతోనే అపజయాలను అధిగమించాలని, విద్య రెక్కలతోనే ఎదిగాలంటూ నినదించిన కలాం దార్శనికత పరమ పవిత్రం, ప్రగతికి ఇంధనం. 'సక్సెస్ అంటే మన సంతకం ఆటోగ్రాఫ్‌గా మారాడమే' అన్న కలాం 'కల అంటే నిద్రలో వచ్చేది కాదని, నిద్ర పోనివ్వకుండా విజయం వరించే దాకా మనల్ని కార్యోన్ముఖులను చేసేది' అని నమ్మిన అపూర్వ మూర్తిమత్వ నిధి మన అజేయ అబ్దుల్ కలాం సామాన్య ప్రజల మదిలో తిష్టవేసిన ప్రేరణామూర్తి, నిత్య చైతన్య స్ఫూర్తి.

# ఇందిరమ్మ ఇల్లు పథకం పేదల గృహస్వప్నాలకు వసంతం



**రామాయంపేట,అక్టోబర్13(సూర్యరేఖ)** పేదల కలల గృహానికి రూపం ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం కింద మరొక కుటుంబం సంతోషంలో మునిగిపోయింది. రామాయంపేట పట్టణంలోని 6వ వార్డుకు చెందిన మ్యాతరి రాజేశ్వరి ఇంటి నిర్మాణంలో భాగంగా స్లాబ్ వేసే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ప్రధాన అతిథిగా హాజరైన తాజా మాజీ కౌన్సిలర్ దేమె యాదగిరి కొబ్బరికాయ కొట్టి పనులకు శుభారంభం చేశారు.స్లాబ్ వేసే కార్యక్రమం అనంతరం స్థానికులు రాజేశ్వరి కుటుంబానికి శుభాకాంక్షలు తెలుపుతూ,ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నం పేదల గుండెల్లో నమ్మకాన్ని నింపిందని ప్రశంసించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇందిరమ్మ ఇల్లు ఒక్కొక్క ఇంట్లో సంతోషం,పేదల జీవితంలో వెలుగులు! నింపిందని తెలిపారు.ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో పేదలకు సొంత ఇల్లు కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం పేదల జీవితాల్లో వెలుగునిస్తోంది.ప్రతి అర్హత కుటుంబం గృహ యజమానిగా మారే రోజు దూరంలో లేద"ని అన్నారు.అలాగే పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చింతల స్వామి మాట్లాడుతూ...ఇంటి కలలతో గడిపే కుటుంబాలకు ఇది ఆశాకిరణం..ప్రభుత్వం పథకం కింద ప్రతి ఒక్కరికి సౌకర్యవంతమైన గృహం అందించడానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు అల్లాడి వెంకటేష్,రజక సంఘం నాయకులు మ్యాతరి కిషన్,మంగలి నరసింహులు సార్గ భూమయ్య,మాసుల రాములు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి కృషి





**నాచారంలో రూ.కోటి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,అక్టోబర్14(సూర్యరేఖ)** నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషిచేస్తున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.నాచారం డివిజన్లోని ఈఎస్ఐ హాస్పిటల్ లోపల నుండి చాలాకాలంగా ఉన్న ఓపన్ నాలా పూడిక ఏర్పడి పూర్తిగా డ్రైనేజీలు రోడ్లపైకి ప్రవహించడంతో ఈ సమస్య పరిష్కారానికి రూ.90 లక్షల వ్యయంతో భారీ వర్షపు నీటి డ్రైనేజీ నిర్మాణానికి,అన్నపూర్ణ కాలనీలో సుమారు రూ.10లక్షలతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్,లను ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.విడతల వారీగా నియోజకవర్గంలోని ప్రతీ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈఎస్ఐ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ ఎం.రమేష్ బాబు,నాచారం డివిజన్ బారాస పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు రామ్ రెడ్డినగర్ కాలనీ సభ్యులు అన్నపూర్ణకాలనీ సభ్యులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉప్పల్ భారత్ నగర్ లో అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి





**రూ.20 లక్షలతో ఉప్పల్ భారత్ నగర్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం..**

**ఉప్పల్,అక్టోబర్14(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.అందులో భాగంగానే మంగళవారం రజితపరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ ఓల్డ్ భారత్ నగర్ లో విస్తృతంగా పర్యటించారు.ఈ కాలనీల్లో రూ.20 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులను హెచ్ఎండబ్ల్యుఎస్ అధికారి సత్యనారాయణ బస్తీ వాసులతో కలిసి పరిశీలించారు.తొందరలోనే ఓల్డ్ భారత్ నగర్ లో స్ట్రోమ్ వాటర్ డ్రెన్,సీసీ రోడ్లు నిర్మాణం పనులు జరుగుతాయని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యుఎస్ మేనేజర్ సత్యనారాయణ సల్లా ప్రభాకర్ రెడ్డి, ముత్యంగారి రామ్ లక్ష్మణ్,ప్రశాంత్ రెడ్డి,గొరిగ చిరంజీవి,కరే రాజు హరిబాబు చిన నవీన్ గొరిగ కళమ్మ,ఆలే మల్లేష్ ఆలే వెంకటేశ్ బట్కిరి శివ కణమైన నరేష్,రంగుల శేఖర్ ముదిరాజ్ వంశీగౌడ్,శివ పాల్గొన్నారు.

# 317 బాధిత ఉపాధ్యాయులు అందరికి న్యాయం చేయాలి

**నిజాంపేట,అక్టోబర్14(సూర్యరేఖ)** 317 జీవో కారణంగా స్థానిక జిల్లా కోల్పోయిన ఉపాధ్యాయులందరికి శాశ్వతంగా వారి స్వంత జిల్లాలకు కేటాయించేలా చూడాలని టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రణీడ్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు.ఈ మేరకు టిఆర్టిఎఫ్ మెదక్ జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిజాంపేట మండలం నార్లాపూర్ లో హైస్కూల్లో ప్రారంభించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బైతి ఐలయ్య మాట్లాడుతూ...తాత్కాలిక డిప్యూటేషన్ కోసం ఇచ్చిన జీవో ఎంఎస్ నం.190 సీనియర్ ఉపాధ్యాయులకు అన్యాయం చేసేలా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నవీన్ రత్నాకర్,ప్రధాన కార్యదర్శి మహేశ్వర్,జిల్లా బాధ్యులు మోహన్ పరమేశ్వర్ శ్రీకాంత్ రెడ్డి,వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## అర్ధరాత్రి నస్కల్ పెట్రోల్ బంక్‌లో దొంగల హల్‌చల్



**నిజాంపేట,అక్టోబర్14(సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో అర్ధరాత్రి దొంగల బీభత్సం సృష్టించారు.గ్రామంలోని శ్రీబాలాజీ పెట్రోల్ బంకు గత కొద్ది రోజులుగా మూతబడి ఉంది. అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు అద్దాలు పగలగొట్టి బంకులోని సీసీ కెమెరాలు కంప్యూటర్, మానిటర్ల,ను ఎత్తుకెళ్లారని యజమాని యాదగిరి తెలిపారు.యజమాని పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి విచారణ చేపట్టామన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై కట్టుదిట్టమైన చర్యలు..

**టి.జి.ఎం.డి.సి.మంచిర్యాల,భూపాలపల్లి జిల్లాల ప్రాజెక్టు అధికారి రామకృష్ణ**



**మంచిర్యాల,అక్టోబర్14 (సూర్యరేఖ)** జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా సంబంధిత శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని టి.జి.ఎం.డి.సి.మంచిర్యాల భూపాలపల్లి జిల్లాల ప్రాజెక్టు అధికారి పి.రామకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇసుక మాఫియా కొనసాగుతుందని,అధికారులు నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తున్నారని సామాజిక మాధ్యమాలలో వస్తున్న అవాస్తవ కథనాలలో ఎలాంటి నిజం లేదని తెలిపారు.జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో ఇసుక అక్రమ రవాణా జరగకుండా విస్తృత తనిఖీలు చేపట్టడంతో పాటు సరిహద్దుల వద్ద ప్రత్యేక నిఘా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.వ్యక్తిగత ప్రయోజనాల కోసం సామాజిక మాధ్యమాలలో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇసుక రవాణా పారదర్శకంగా లబ్ధిదారులకు అందుతుందని,ఈ విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని తెలిపారు. అసంబద్ధమైన,అవాస్తవ ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని తెలిపారు.

## భారీ పైపు లైన్ పనులను పర్యవేక్షించిన జియాగూడ సెక్షన్ ఆఫీసర్ వి.చంద్రమోహన్..



**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్14(సూర్యరేఖ)** కొండాపూర్ నుండి గోడకొండల వరకు ఉన్న ఫేజ్3 మెయిన్లో లీకేజీ మరమ్మత్తు మరియు పాత ఎయిర్ వాల్వు,టీలు,గేట్ వాల్వు,బటర్ఫ్లైవాల్వు మరియు చెక్ వాల్వును మరమ్మతులు,భర్తీ చేయడానికి వీలుగా 13వ తేదీ సోమవారం ఉదయం 6 గంటల నుండి 14వ తేదీ మంగళవారం సాయంత్రం 6 గంటల వరకు 36 గంటల పాటు నీటి సరఫరా నిలిపివేసి చేపట్టిన పనులల్లో భాగంగా పురానాపూల్ ప్రాంతంలో భారీ పైపు లైన్ పనుల మరమ్మతులు కొనసాగాయి.ఈ పనులను జియాగూడ సెక్షన్ ఆఫీసర్ వి.చంద్రమోహన్,గోడకికబర్ సెక్షన్ ఆఫీసర్ గురునాథ్,జియాగూడ సెక్షన్ వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గా ప్రసాద్ తదితరులు దగ్గరుండీ పర్యవేక్షించారు.

# హామీ ఇచ్చిన 24గంటలలోపే లక్ష్మీ నరసింహ కాలనీలో డ్రైనేజీ పనులు





## కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డిని అభినందించిన కాలనీవాసులు

**ఉప్పల్,అక్టోబర్14(సూర్యరేఖ)** ప్రజా ప్రతినిధులు ఉండేదే ప్రజల సమస్యలను పరిష్కరించడం.. కష్టాలు వచ్చినప్పుడు ఆదుకోవడం..ఈ రెండు పనులు చేస్తున్నారు. ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి,ప్రజలు కలిసినప్పుడు,వారి సమస్యలు చెప్పినప్పుడు.. హామీలు ఇవ్వడం,ఆ తర్వాత కనిపించకుండా పోవడం మరికొందరు తత్వం కానీ రజిత పరమేశ్వర్ రెడ్డి ఇందుకు భిన్నంగా ఇచ్చిన మాట కోసం..24 గంటలు తిరగకముందే అభివృద్ధి పనులు చేపిస్తూ.. అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. విషయానికొస్తే..కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి సోమవారం అభివృద్ధి పనుల పర్యవేక్షణకు ఉప్పల్ హిల్స్ కు వెళ్లారు .అదే సమయంలో పక్కకాలనీ లక్ష్మీనరసింహ కాలనీవాసులు డ్రైనేజీ సమస్యను కార్పొరేటర్ దృష్టికి తెచ్చారు.అంతే మీ సమస్యను వెంటనే పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.ఇచ్చిన మాట ప్రకారం నిలబెట్టుకునేందుకు మంగళవారం ఉదయాన్నే డ్రైనేజీ పనులు కూడా ప్రారంభమయ్యేలా చర్యలు చేపట్టారు. స్వయంగా కార్పొరేటర్ పనులను సైతం ప్రారంభించడం గమనార్హం. కార్యక్రమంలో డిఈ వెన్నెలగౌడ్,ఏఈ రాజ్ కుమార్,శ్రీనివాస్ రెడ్డి,దుర్గం నవీన్ యాదవ్,ఈగ ఆంజనేయులు ముదిరాజ్ సల్లా ప్రభాకర్ రెడ్డి,ఆకు రవి నాగరాజు రవి గోరిగే సత్తయ్య శేఖర్ గౌడ్ మల్లారెడ్డి బాలు యాదవ్ మహేష్ అంజయ్య, శంకర్ పర్వతాలు గోవింద్ కుమార్ లడ్డు కుమార్ మహేష్ గౌడ్ రాజు బాలయ్య రాజుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్





**ఉప్పల్,అక్టోబర్14 (సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీలు,బస్తీల్లో జరుగుతున్న స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్,సివరేజ్ పైప్ లైన్ల,సిసి రోడ్ల పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం,వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ మంగళవారం పర్యవేక్షించారు.అనంతరం కార్పొరేటర్ గీతాప్రవీణ్ జిహెచ్ఎంసి,వాటర్ వర్క్స్ అధికారులతో మాట్లాడుతూ... రాఘవేంద్రనగర్, సాయిరాంనగర్ కాలనీలో రూ.25 లక్షలతో నిర్మిస్తున్న స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులను,ధర్మపురి, సాయిరాంనగర్ కాలనీలో రూ.14 లక్షలతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్డు పనులను,బీరప్పగడ్డ,ధర్మపురి కాలనీలో రూ.24 లక్షలతో నిర్మిస్తున్న నూతన సీవరేజ్ పైప్ లైన్ పనులను పర్యవేక్షించారు. జిహెచ్ఎంసి,వాటర్ వర్క్స్ అధికారులకు నాణ్యత ప్రమాణాలు కాంట్రాక్టర్ పాటించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని,ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్వరత గతిన పనులు పూర్తి అయ్యే విధంగా అన్నీ చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగింది.కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు డి.ఈ.వెన్నెలగౌడ్,ఏ.ఈ.రాధిక, వాటర్ వర్క్స్ ఏఈ సత్యనారాయ,వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ ఉపేందర్,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,ఎదుల కొండలరెడ్డి, కోకొండ జగన్,ముద్దం శ్రీనివాస్ యాదవ్,పలే వేణు గౌడ్,మార్క శ్రీను గణేష్ చిన్న సత్యనారాయణ జంగయ్యయాదవ్ వివిధ కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల అక్రమ లావనపై రైతు-కార్మిక సంఘాల ఆందోళన






**బెల్లంపల్లి,అక్టోబర్14(సూర్యరేఖ)** బెల్లంపల్లి నియోజకవర్గం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని నెమిళ్లగుట్టలోని సర్వే నంబర్ 60లో 55 ఎకరాల 18 గుంటల ప్రభుత్వ భూమిని కొంతమంది భూకబ్జా మాఫియా,భూమి వ్యాపారస్తులు,రాజకీయ ప్రభావం ఉన్న వ్యక్తులు అక్రమంగా లావన పట్టాలు తీసుకొని భవనాలు నిర్మించి విక్రయిస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. నెమిళ్లగుట్ట ప్రాంతం 20-30 సంవత్సరాల క్రితం నెమిళ్ల నివాస ప్రాంతంగా ప్రసిద్ధి చెందింది. అయితే కొంతమంది భూకబ్జామాఫియా ఈ ప్రాంతాన్ని నామరూపాలుగా లేకుండా చేసి, ఎర్రకుంట చెరువులో మట్టిని నింపి,భవనాలు నిర్మించారు. భూభాగం పరంగా భద్రతా పరిమిత ప్రాంతంలో ఉన్నప్పటికీ,భూమి వ్యాపారం కొనసాగుతోంది. రైతు-కార్మిక సంఘాల ఐక్యవేదిక అధికారులు ప్రభుత్వ భూమిని భూమిలేని పేదలకు ఇంద్రమ్మ గృహాల కింద కేటాయించాలని,లావన పట్టాలు ఇచ్చిన అధికారులపై తక్షణమే చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.అదనంగా ఎర్రకుంట చెరువు పునరుద్ధరణ పనులు సమగ్రంగా ప్రారంభించాలని సూచించారు. సమస్యపై సమీక్షలో పాల్గొన్న నాయకుల్లో టి.మణి రాంసింగ్ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం.డి.చాంద్ పాషా,సిపిఐ ఎం.ఎల్,అంబాల మహేందర్,ఎస్.జి.కె.ఎస్. సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు, గోగర్ల శంకర్, ఏ.ఐ.కె.కె.ఎస్.ఉన్నారు.

**ఐక్యవేదిక హెచ్చరించింది..**

భూకబ్జా మాఫియాపై తక్షణ చర్యలు తీసుకోవకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

## ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు పెట్టవద్దు..

**రైతు సమస్యలపై అదనపు కలెక్టర్ వినతి పత్రం అందజేత..**



**నిజాంపేట,అక్టోబర్14(సూర్యరేఖ)** కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు పెట్టకుండా ధాన్యం కొనుగోళ్లు జరపాలని మండల సీనియర్ నాయకులు కలుచుగారి రాజిరెడ్డి పేర్కొన్నారు.మంగళవారం రైతు సమస్యలపై అదనపు కలెక్టర్ వినతి పత్రం అందజేసి మాట్లాడారు. ధాన్యం సేకరణలో ఎలాంటి లోటుపాట్లు,ప్రభుత్వ నిబంధనలకు మించి తూకం వేయకుండా చర్యలు తీసుకోవాలి.కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులను రైతు ఖాతాలో జమ చేయాలి,సన్న వడ్లకు బోనస్ లో జాప్యం జరపకుండా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారాన్ని అందించి రైతులను అదుకోవాలన్నారు.

## జేరిపోతుల సుప్రియ జ్ఞాపకార్థం బెల్లంపల్లిలో సాయి భోజన్ అన్నదానం



**బెల్లంపల్లి,అక్టోబర్14(సూర్యరేఖ)** బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో జేరిపోతుల సుప్రియ జ్ఞాపకార్థం సాయి భోజన్ అన్నదానం కార్యక్రమం మంగళవారం మధ్యాహ్నం నిర్వహించబడింది. గర్భిణులు,బాలింతలు,డయాలసిస్ రోగులు, అన్నార్తులు అన్నదానం పొందారు.కార్యక్రమంలో డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి,ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్,సభ్యులు,కాంపల్లి రాజేశ్వరి, జేరిపోతుల చంద్రకళ,సేవకులు పోతురాజుల తిరుపతి,ఆరెల్లి కుమార్, పట్టిక ప్రతినిధులు, రంగసాగర్ దాతలు పాల్గొన్నారు.ట్రస్ట్ వ్యవస్థాపకులు తెలిపారు.ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం,అన్నదానంతో తృప్తి పరుద్దాం అని తెలిపారు.

## తులజాపూర్ లో తుల్జాభవాని మాతను దర్శించుకున్న

**ఎమ్మెల్యే కాలే యాదయ్య,ఉమ్మడి రాష్ట్ర ఎస్సీ సేల్ మాజీ చైర్మన్ మిత్రకృష్ణ బృందం**
**మిత్ర అభిషేక్ చేతుల మీదిగా అమ్మవారికి పట్టుచీర,వడి బియ్యము సమర్పణ..**







**నాంపల్లి,హైద్రాబాద్, అక్టోబర్14 (సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఉమ్మడి రాష్ట్ర ఎస్సీ సేల్ మాజీ చైర్మన్ ఆయిందాల కృష్ణ (మిత్ర కృష్ణ) పార్టీ శ్రేణులు అభిమానులతో మహారాష్ట్రలోని తులజాపూర్ ప్రాంతంలో కొలువుదీరిన తులుజా భవాని మాతకు పట్టుచీర,వడి బియ్యము సమర్పించుకొని దర్శనం చేసుకున్నారు. మిత్రకృష్ణ తనయుడు యువ నాయకుడు మిత్ర అభిషేక్ చేతుల మీదుగా తులుజా భవాని మాతకు పట్టుచీర,వడి బియ్యము సమర్పించుకొని మొక్కులు తీర్చుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మడి రాష్ట్ర ఎస్సీ సేల్ మాజీ చైర్మన్ ఆయిందాల కృష్ణ తో పాటు కాగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు..ఈ సందర్భంగా మిత్రకృష్ణ మాట్లాడుతూ తులజాపూర్ లో కొలువుదీరిన తులుజాభవాని మాతను ప్రతి సంత్సరము దర్శించుకొని మొక్కులు తీర్చడం ఆనవాయితీగా కొనసాగుతోందని అన్నారు.భక్తి శ్రద్ధలతో పూజించి,నమ్మిన వారికీ కొంగు బంగారమై భక్తుల కోరిన కోరికలు తీర్చే మాత తులుజాభవాని అమ్మవారిని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ కార్పొరేటర్ పరమేశ్వరి సింగ్ కృష్ణ మూర్తి పరమేష్ మోహన్ బిక్షపతి,విక్కీ పూజారి విజయ్ హరి అరుణ్ కుమార్ టీనా సింగ్ రవి బొమ్మరాజా తదితరులు భారీ సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.

## బెల్లంపల్లిలో ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయ్ పై దాడిని ఖండిస్తూ నిరసన




**బెల్లంపల్లి,అక్టోబర్14(సూర్యరేఖ)**బెల్లంపల్లి దేశ అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయ్ పై దాడి సీరియస్‌గా తప్పు అని దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మంగళవారం బెల్లంపల్లి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీధర్, దేవి,పోచన్న,లు మాట్లాడుతూ...సనాతన ధర్మం పేరుతో హింసను ప్రోత్సహించడం సరిగ్గా లేదని,ఇది రాజకీయ ఉద్దేశాలతో మాత్రమే జరుగుతున్నదని,రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వారు న్యాయమూర్తిపై జరిగిన దాడి భారత న్యాయవ్యవస్థకు,దేశ ప్రజలకు అన్యాయం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు బొల్లం తిలక్ అంబేద్కర్ నాయకులు కుంట ప్రకాష్ కామెరా శ్రీనివాస్ రెడ్డి సారయ్య,దేవి కిరణ్ లాల్,సదాలక్ష్మి మహేష్,సందీప్ రాజేందర్ సంపత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.సమితి నేతలు హెచ్చరిస్తూ..ఈ సంఘటనను వ్యక్తిగత దాడి కాదని, రాజ్యాంగ హక్కులు వ్యక్తిగత విమర్శలపై జరిగిన దాడిగా చరిత్రలో నమోదు చేయాలని అభిప్రాయపడ్డారు


## మాతా రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద సౌజన్యంతో ఆయుర్వేద వైద్య శిబిరం..



**మందమర్రి,సెప్టెంబర్14(సూర్యరేఖ)** సింగరేణి ఉద్యోగులు,వారి కుటుంబ సభ్యులతో పాటు పరిసర ప్రాంత వాసుల ఆరోగ్య సౌకర్యార్థం ఈ నెల 17వ తారీఖున (శుక్రవారం) ఏరియాలోని సీఈఆర్ క్లబ్ లో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సింగరేణి యాజమాన్యం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.కీళ్లు, మోకాళ్ల నొప్పులు బిపి షుగర్ పక్షవాతం,అజీర్ణం, మలబద్ధకం,అస్తమా,స్త్రీ సంబంధిత దీర్ఘకాలిక వ్యాధులకు శుక్రవారం ఉదయం 10 నుండి సాయంత్రం 6 గంటల వరకు సిఈఆర్ క్లబ్ లో (మాతా రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద, హైదరాబాద్) ప్రముఖ ఆయుర్వేద వైద్యులు విశ్వనాథ మహర్షి సౌజన్యంతో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని,ఈ వైద్య శిబిరానికి ఇంతకు మునుపు హాజరైన వారు,కొత్తగా వైద్యం కోసం వచ్చే వారు అందరూ హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## మంచిర్యాల,అసిఫాబాద్ జిల్లాల ఏఐసీసీ ఇన్‌చార్జి నరేష్ కుమార్‌ను కలిసిన బండి లక్ష్మణ్

పార్టీ బలోపేతంపై విస్తృత చర్చ..




**బెల్లంపల్లి,అక్టోబర్14(సూర్యరేఖ)**మంచిర్యాల,అసిఫాబాద్ జిల్లాలకు ఏఐసీసీ ఇన్‌చార్జిగా ఉన్న నరేష్ కుమార్‌ను ఓబీసీ విభాగం కోచైర్మన్ బండి లక్ష్మణ్ హైదరాబాద్‌లోని రాగా హెూటల్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో స్థానిక రాజకీయ పరిస్థితులు,కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు గ్రామస్థాయిలో పార్టీని మరింత బలపరచే విధానాలపై విస్తృతంగా చర్చ జరిగింది.ఈ సందర్భంగా బండి లక్ష్మణ్,మాట్లాడుతూ... మంచిర్యాల అసి ఫాబాద్ జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీకి మంచి ఆదరణ ఉంది.నరేష్ కుమార్ నా యకత్వం, మార్గదర్శకతలో పార్టీ శక్తివంతంగా ఎదుగుతుందని తెలిపారు. ఆయన స్థానిక స్థాయిలో పార్టీ కార్యకర్తల సమస్యలు,ప్రజా సమస్యలపై అవగాహన కల్పించడంలో పార్టీ తగిన చర్యలు చేపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నరేష్ కుమార్ జిల్లాల వారీగా పార్టీ వ్యవస్థ పటిష్ఠత, గ్రామస్థాయి కమిటీల సక్రమమైన పునర్వ్యవస్థీకరణపై సూచనలు చేశారు. నాయకులు,కార్యకర్తలు ప్రజలతో నిత్యం మమేకమై పార్టీ సిద్ధాం తాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో ప్రాంతీయ పరిస్థితులు,రాబోయే ఎన్నికల వ్యూహాలు,పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సి న చర్యలపై కూడా సమగ్ర చర్చ జరిగింది.ఈ సమావేశం కాంగ్రెస్ నాయకులకు ఉత్సాహాన్ని నింపిందని పాల్గొన్న నేతలు పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక విలువ బీఆర్ఎస్ కు లేదు







మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

**నిజాంపేట,అక్టోబర్14(సూర్యరేఖ)**మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ప్రముఖ సంఘ సేవకులు లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్,ల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరై రోగులకు ఉచిత మందులను అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలానికి ఈశాన్యం మూల అయినటువంటి రాంపూర్ గ్రామంలో డాక్టర్ మోహన్ నాయక్ ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.ప్రతి గ్రామంలో ఉచిత క్యాంపులు ఏర్పాటు చేస్తామని,ఈ గ్రామం నుండి పనులు ప్రారంభించినట్టయితే శుభం కలుగుతుందన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతుందని ప్రజలకు ఇచ్చినటువంటి వాగ్దానాలు మూడు సంవత్సరాల కాలంలో నెరవేరుస్తామన్నారు.10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక గ్రామానికి సిసి రోడ్డు వేయించిన దాఖలాలు లేవని బీఆర్ఎస్ ను విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట కట్టుబడి ఉంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్,మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు,మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ పట్టణ అధ్యక్షుడు కొమ్మట బాబు పంజా మహేందర్ నసీరుద్దీన్ మారుతి మాజీ సర్పంచ్లు కొమ్మట సత్యనారాయణ ఆకుల బాలయ్య బాజా రమేష్ మధుసూదన్ రెడ్డి నాగరాజు వై.వెంకటేశం రాజు నాయక్,శ్రీనివాస్ నాయక్, మహేందర్ రెడ్డి,గరుగుల శ్రీనివాస్ అందే స్వామి సూరా రాములు,తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో బాకీ కార్డుల పంపిణీ







**నిజాంపేట,అక్టోబర్14(సూర్యరేఖ)** మండల కేంద్రంలో మండల బీఆర్ఎస్ నాయకులు ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ మోసపూరిత హామీలను ఎండగడుతూ బాకీ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు మోసపూరిత హామీలతో గద్దెనెక్కిందని,కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఎండగడుతూ ప్రతి ఇంటింటికి తిరుగుతూ బాకీ కార్డులను అందించామన్నారు.22 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు రైతుబంధు, కళ్యాణ లక్ష్మి,తులం బంగారం రైతురుణమాఫీ, వృద్ధులకు పెన్షన్ నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు విద్యార్థినిలకు స్కూటీ దివ్యాంగులకు 6వేల పెన్షన్ ఇస్తామని చెప్పి మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజలు సరైన గుణపాఠం చెప్తారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బిజ్జా సంపత్,మాజీ ఎంపిటిసి బాల్ రెడ్డి వెంకటస్వామి,మాజీ సొసైటీ చైర్మన్ కిష్టారెడ్డి గ్రామ అధ్యక్షుడు చల్మెటి నాగరాజు, బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు రంజిత్ గౌడ్, యూత్ అధ్యక్షులు మావురం రాజు చంద్రం లచ్చపేట రాములుగౌడ్,పంపరి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 18న రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయండి





**రాష్ట్ర బంద్ తో రిజర్వేషన్ వ్యతిరేకుల కళ్ళు తినిపిస్తాం..**
**బంద్ కు అఖిలపక్ష పార్టీలు మద్దతు ప్రకటించాలి..**
**బంద్ లో పార్టీలకతీతంగా బీసీ శ్రేణులు పాల్గొని బీసీల సత్తాచాటాలి..**

**ఉప్పల్,అక్టోబర్14(సూర్యరేఖ)**బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల18న జరిగే తెలంగాణ రాష్ట్ర బంద్ లో పార్టీలకతీతంగా సమస్త బీసీ శ్రేణులు పాల్గొని బీసీల ఐక్యతను చాటాలని బీసీ జేఏసీ చిల్కానగర్ కమిటీ పిలుపునిచ్చారు.మంగళవారం ఉప్పల్ లో చిల్కానగర్ నోవా బెంక్వట్ హాల్ లో ఈ బందుకు రాష్ట్రంలోని విద్యాసంస్థలు వ్యాపార వర్గాలు అన్ని వర్గాల ప్రజలు సహకరించి బందును విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బీసీల రాష్ట్ర బంద్ ద్వారా బీసీల ఐక్యతను చైతన్యాన్ని చాటి చెప్పాలని బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని దేశానికి వినిపించడం కోసమే బంద్ చేయాల్సి వస్తుందని బీసీలకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆపేది లేదని హెచ్చరించారు. బీసీలకు న్యాయబద్ధంగా రావలసిన రిజర్వేషన్లను కోర్టులను వేదికలుగా చేసుకొని అగ్రకులాలు అడుగడుగునా అడ్డుకుంటున్నారని,ఇది ఎంతవరకు సమంజసం వారు ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగే బీసీ ఉద్యమం వ్యక్తుల ప్రయోజనాల కోసం కాదని బీసీ వ్యవస్థకు మేలు జరిగే ఉద్యమం అని,ఈ ఉద్యమంలో అన్ని రాజకీయ పార్టీలో ఉన్న బీసీ శ్రేణులు కలిసి వచ్చి ఈనెల 18న జరిగే రాష్ట్ర బంద్ ను చరిత్రలో కనివిని రీతిలో విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.బీసీల ఆత్మ అభిమానాన్ని దెబ్బతీస్తూ బీసీల రిజర్వేషన్లను తగ్గించాలని కుట్రలు చేసే వాళ్లకు బుద్ధి చెప్పేలా బీసీలు ఉద్యమించే సమయం ఆసన్నమైందన్నారు. రాష్ట్ర బంద్ కు అఖిలపక్ష రాజకీయ పార్టీలు స్వచ్ఛందంగా మద్దతు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఎక్కడికక్కడ బీసీలు జేఏసీలుగా ఏర్పడి బంద్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం 36 మంది సభ్యులతో చిల్కానగర్ బీసీ జేఏసీని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ జేఏసీ కమిటీలో పుప్పాల వెంకటేశ్వర్లు,గజ్జెల సత్యరాజ్ గౌడ్,బోడ విద్యాసాగర్,తెలంగాణ సంపత్,అంబటి జగదీష్,దేవసాని బాలచందర్,నేర్దం భాస్కర్ గౌడ్, గోనే అంజయ్య,కొండోజ అశోక్ చారి,జల్లి మోహన్, రామరాజు యాదవ్,సంఘ స్వామియాదవ్, ఓర్సుశేఖర్,గోనే శ్రీకాంత్,తన్నీరు కొండల రావు,రాగిరి జ్ఞానేశ్వర్,పిట్టల నరేష్,సకినాల ప్రసాద్ నేత, కొయ్యడ ప్రసాద్ నేత,శనిగరం తిరుమలేష్, పలుగుల యాదగిరి కావలి నరసింహ బజారు జగన్ గౌడ్,గుర్రాల మల్లేష్ పెండెం నాగరాజు,పల్లె రాజ్ కుమార్ గౌడ్ శివ కోటి కొంపల్లి రవి నరసింహచారి కొంపల్లి బాలరాజు సీతారామ చారి ఆలే నరేందర్ బూర్గుల రమేష్ గౌడ్ పైడిపాల సాయిలు షామీర్ పేట్ చంద్రయ్య కొర్ర కృష్ణ నాయక్ డాక్టర్ అశోక్ పుల్లంగారి రవీందర్ ను కమిటీ సభ్యులుగా తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పండ్ల కిషన్ గౌడ్, వెంకన్న,బజార్ హేమంత్ గౌడ్ రామగిరి సురేష్,మట్ట రమేష్ గౌడ్ ఏక్కల్ దేవి నర్సింలు నాగు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్ట్రేలియా వెస్ట్రన్ సిడ్నీ యూనివర్సిటీ,ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయాలు అవగాహన ఒప్పందాలు

**నాలుగో సంవత్సరం సిడ్నీలోని వెస్టన్ సిడ్నీ యూనివర్సిటీలో చదువుకునే విధంగా డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రాంపై ఒప్పందం..**

**రాజేంద్రనగర్,అక్టోబర్14(సూర్యరేఖ)** ఆస్ట్రేలియాకు చెందిన ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయం వెస్టన్ సిడ్ని యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆయాన్ అండర్సన్ నేతృత్వంలో ఉన్నత స్థాయి ప్రతినిధుల బృందం,ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య,ఇతర అధికారులతో మంగళవారం కీలక సమావేశం నిర్వహించింది.గత ఆరు మాసాలుగా వివిధ స్థాయిల్లో జరిగిన చర్చల అనంతరం వ్యవసాయ విద్య,మరియు పరిశోధన రంగాలలో ఈ రెండు విశ్వవిద్యాలయాలు కొన్ని కీలక భాగస్వామ్య రంగాలపై చర్చించి ఇటీవలనే అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.ఈ అవగాహన ఒప్పందాల ప్రకారం వ్యవసాయ విద్య,మరియు పరిశోధన రంగాలలో వివిధ కార్యక్రమాలను సంయుక్తంగా చేపట్టేందుకు నేటి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో మొదటిది ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వెస్టన్ సిడ్నీ యూనివర్సిటీ సంయుక్తంగా బీఎస్సీ అగ్రికల్చర్ కోర్సును ఈ విద్యా సంవత్సరం నుంచే ప్రారంభిస్తున్నారు. ఇందులో భాగంగా మూడు సంవత్సరాలు పిజెటిఎయు రాజేంద్రనగర్ లోనూ మరియు నాలుగో సంవత్సరం సిడ్నీలోని వెస్టన్ సిడ్నీ యూనివర్సిటీలో చదువుకునే విధంగా డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రాంపై ఒప్పందం కుదిరింది. ఈ విధంగా నాలుగు సంవత్సరాలు పూర్తి చేసిన



తర్వాత విద్యార్థులు పిజెటిఎయు నుంచి బీఎస్సీ అగ్రికల్చర్ డిగ్రీని మరియు వెస్టన్ సిడ్ని యూనివర్సిటీ నుంచి బీఎస్సీ వ్యవసాయ ఆహార శాస్త్రంలో డిగ్రీని పొందుతారు.విద్యార్థులు తదుపరి పీజీ,పీహెచ్డీ కోర్సులను వెస్టన్ సిడ్నీ యూనివర్సిటీలో నేరుగా చేసుకొనే విధంగా ఒప్పందం కుదిరింది.ఈ విధంగా తెలంగాణ నుండి ప్రతి సంవత్సరం 25 నుంచి 30 మంది విద్యార్థులకు ఆస్ట్రేలియాలో నేరుగా చదువుకునే అవకాశం కలుగుతుంది.అదేవిధంగా,వ్యవసాయ రంగంలో వేగంగా వస్తున్న కృత్రిమ మేధా ఆధారిత సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలంగాణ రైతాంగానికి అందే విధంగా వెస్టన్ సిడ్నీ యూనివర్సిటీతో పిజెటిఏయు మరో కీలక ఒప్పందాన్ని కుదుర్చుకుంది.ఈ సందర్భంగా వెస్టన్ సిడ్నీ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ అయాన్ అండర్సన్ మాట్లాడుతూ...భారత వ్యవసాయ పరిశోధనా మండలి ఇప్పటికే డబ్ల్యూ.ఎస్.యుతో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని,దాని ప్రకారం భారతదేశంలోని వివిధ వ్యవసాయ విశ్వవిద్యాలయాలతో సంయుక్తంగా విద్య,పరిశోధనా రంగాలలో కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఉందని తెలిపారు. ఇందులో భాగంగా పిజేటీఏయుతో గత కొన్ని నెలలుగా చర్చల అనంతరం ఈడ్యూయల్ డిగ్రీ ప్రోగ్రాం ఈ సంవత్సరం నుండి ప్రారంభిస్తున్నామని, అంతేకాకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయ రంగంలో ప్రవేశపెట్టే విధంగా అగ్రి రోబోటిక్స్ మరియు కృత్రిమ మేధస్సు ఆధారిత సాంకేతిక పరిజ్ఞానాలపై ఒప్పందం కుదరటం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య మాట్లాడుతూ...గత ఏడాది కాలం నుండి 4 అంతర్జాతీయ మరియు 5 జాతీయ సంస్థలతో వ్యవసాయ విద్య మరియు పరిశోధన రంగాలలో పరస్పర సహకారం కోసం అవగాహన ఒప్పందాలు కుదుర్చుకొని వివిధ కార్యక్రమాలు ప్రారంభిస్తున్నామని,అందులో భాగంగానే ఈ విద్యా సంవత్సరంలో 25 మంది విద్యార్థులకు పీజేటిఏయు -వెస్టన్ సిడ్నీ యూనివర్సిటీ డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రాం కింద ప్రవేశాలు కల్పించామని చెప్పారు.ఈ కార్యక్రమంలో డబ్ల్యూ.ఎస్.యు ప్రొఫెసర్ మార్క్, డాక్టర్ నిషా రాకేష్,డాక్టర్ కోపల్ చౌబేతో పాటు, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి డీన్స్ డాక్టర్ ఝాన్సీ,డాక్టర్ ఈశ్వరి,డాక్టర్ రమణారావు,డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి,అంతర్జాతీయ ప్రోగ్రామ్స్ డైరెక్టర్ డా.రాములు మరియు రిజిస్ట్రార్ డాక్టర్.జీ.ఈ. సిహెచ్.విద్యాసాగర్ తో పాటు విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విజయవాడ కనకదుర్గమ్మతల్లి దర్శనం చేసుకున్న శంకర్ పల్లి మండలం బిజెపి సీనియర్ నాయకుడు షణ్ముఖప్ప



**శంకర్ పల్లి,అక్టోబర్14 (సూర్యరేఖ)** శంకర్ పల్లి మండల పరిధి మోకిల గ్రామ నివాసి అయిన మండల బిజెపి సీనియర్ నాయకుడు ఆధ్వర్యంలో విజయవాడ కనకదుర్గమ్మ తల్లి దర్శనం చేసుకోవడం జరిగింది.ఆ తర్వాతవారు మాట్లాడుతూ... కనకదుర్గమ్మ తల్లి ఆశీస్సులు తెలంగాణ రాష్ట్ర ప్రజల పైన ఉండాలని కోరుకున్నాడు.బిజెపి పాలిత రాష్ట్రాలు ఏవిధంగా అభివృద్ధి చెందుతున్నాయో తెలంగాణ రాష్ట్రం కూడా ఆ విధంగా బిజెపి ప్రభుత్వం వస్తే అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశాడు.నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న నిస్వార్ధమైన పాలనకు ప్రజలు జేజేలు పలుకుతున్నారని తెలిపారు.నరేంద్ర మోడీ భారతదేశానికి ఒక వెన్నుముక లాంటోడు అని తెలిపారు.ప్రపంచ పటంలో భారతదేశానికి ఒక గుర్తింపు తీసుకో వచ్చిన వ్యక్తి అభినవమన్యుడు మన నరేంద్రమోడీ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి యాదయ్య,రంగారెడ్డి జిల్లా సీనియర్ నాయకుడు వెంకట్ రెడ్డి,పార్లమెంటు ఇన్చార్జి సీనియర్ నాయకుడు మైలారం వెంకటేష్, మైపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తులో తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలి..


**వంటేరు ప్రతాప్ రెడ్డి**

**ఎర్రగిరిజవర్షిని శాలువా కప్పి సంబంధించిన వంటేరు**



**మేడ్చల్,అక్టోబర్14(సూర్యరేఖ)** ఎమ్మార్పీఎస్ మేడ్చల్ మండల సీనియర్ నాయకులు ఎర్ర బాలకృష్ణ కుమార్తె ఎర్ర గిరిజవర్షిని నీట్ పరీక్షలో మంచి ర్యాంక్ సాధించి సంగారెడ్డిలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ (వైద్య)సీటును సాధించడంతో గజ్వేల్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి గిరిజవర్షిణిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....భవిష్యత్తులో తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ టీడీపీ నాయకులు వాసు వర్మ,కాళ్లకల్ మాజీ సర్పంచ్ కాళీదాస్,నాగిరెడ్డి, కిషన్,తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమ భవనం స్వాధీనం





**తహసిల్దార్ సతీష్ కుమార్ శర్మ**

**మందమర్రి,అక్టోబర్14,(సూర్యరేఖ)** పట్టణంలోని పోలీస్ స్టేషన్ పక్కన గల ప్రభుత్వ భూమిలో నిర్మించిన వృద్ధాశ్రమాన్ని (హ్యాపీహెూమ్) ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవడం జరిగిందని మండల తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్ తెలిపారు. మంగళవారం పట్టణంలోనీ ప్రభుత్వ భూమిలో టెండరు ప్రక్రియ ద్వారా నిర్మాణం పూర్తి చేసుకున్న వృద్ధాశ్రమాన్ని నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ తో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిర్మాణం పూర్తయి ఖాళీగా ఉన్న వృద్ధాశ్రమ భవనంలో అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకోవడంతో సదరు కాంట్రాక్టరు నుండి భవనాన్ని స్వాధీన పరచుకుని తాళం వేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా టెండరు ద్వారా నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ కొంగల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే నల్లాల ఓదెలు ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో వృద్ధాశ్రమం నిర్మాణానికి ప్రభుత్వం టెండర్ పిలువగా టెండర్ తగ్గించుకొని మరి పనులు చేపట్టడం జరిగిందని, నిర్మాణం పూర్తి చేసి బిల్లులు చెల్లించాలంటూ పలు మార్లు ప్రభుత్వానికి విన్నవించుకున్నానని,పదేళ్ల క్రితం నిర్మాణం పూర్తి చేసుకున్న భవనానికి ఇప్పటివరకు బిల్లులు మజులు కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నమని ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధాశ్రమం నిర్మాణంతో పాటు వృద్ధులకు వంట చేయడం కోసం కిచెన్ షెడ్ నిర్మాణం చేయడం జరిగిందని,బిల్లులు పెండింగ్ ఉండటంతో గోడలు పూర్తై స్లాబ్ పని మాత్రమే మిగిలిందని, అంతేకాకుండా నీటి వసతి కోసం బోర్ ఏర్పాటు చేశామని,ప్రభుత్వం బిల్లులు మంజూరు చేస్తే మిగతా పనులు,కలర్ పనులు కూడా పూర్తి చేస్తామని వీటికి సంబంధించిన బిల్లులు గత పది సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.వృద్ధాశ్రమ భవనాన్ని తహసిల్దార్ చేతుల మీదుగా ప్రభుత్వానికి అప్పగించడం జరిగిందని కాంట్రాక్టర్ తిరువతి రెడ్డి స్పష్టం చేశారు.పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని తహసిల్దార్ను కోరగా సానుకూలంగా స్పందించిన తహసిల్దార్ మరల దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి బిల్లులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని సదరు కాంట్రాక్టర్ కు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు సిబ్బంది బీఆర్ఎస్ నాయకులు తోట సురేందర్ సీపెల్లి సాగర్ పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీతను అవమానించేలా మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్ మహిళలకు క్షమాపణ చెప్పాలి...

**ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**



**కౌల్చారం,అక్టోబర్14 (సూర్యరేఖ)** మంత్రి పొన్నం ప్రభాకర్ భర్తను కోల్పోయిన బాధల్లో ఉన్న జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీతను అవమానించేలా మాట్లాడిన మాటలను వెంటనే వెనక్కి తీసుకొని క్షమాపణలు చెప్పాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు.మంగళవారం కౌల్చారం మండల పర్యటనకు వచ్చిన సునీత లక్ష్మారెడ్డి వరిగుంతంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.భర్తను కోల్పోయిన బాధలో ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత బాధతో ఏడిస్తే, మాజీ మంత్రి హరీష్ రావు, సబిత ఇంద్ర రెడ్డి, సినీత లక్ష్మారెడ్డి కంటిలో నుండి నీళ్లు వచ్చాయని ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ కు సినిమాలో లా నాటకాల ఏడుపు ఏడుస్తున్నట్లు అనడం సిగ్గుచేటు అన్నారు.భర్తను కోల్పోయిన బాధలో ఉన్న మహిళను ఆదరించి అండగా ఉండాల్సింది పోయి అవమానించే మాట్లాడడం సరికాదన్నారు. మంత్రి పొన్నం వెంటనే తన మాటలను వెనక్కి తీసుకొని క్షమాపణలు చెప్పకుంటే మహిళా కార్యకర్తలతో కలిసి మంత్రి పొన్నం ఇంటినిముట్టడిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హెచ్చరించారు.రాష్ట్రంలో మంత్రుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు.తమ తోటి మంత్రులను సైతం మహిళలు,అట్టడుగు వర్గాలకు చెందిన వ్యక్తులు అన్న బేధం లేకుండా వ్యంగ్యంగా మాట్లాడుతున్నారన్నారు.ఇలాంటి పరిస్థితి గతంలో ఎన్నడూ చూడలేదన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యురాలు ముత్యంగారి మేఘమాల సంతోష్,పార్టీకి చెందిన మహిళా కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# త్వరలో ఉప్పల్ నియోజకవర్గం బీసీ జేఏసీ ఏర్పాటు చేస్తాం

**బీసీ జేఏసీ నేతల వెల్లడి**

**ఉప్పల్,అక్టోబర్14(సూర్యరేఖ)** 42 శాతం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడం అన్యాయమని,తమ అసంతృప్తిని తెలియజేస్తూ 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం రాష్ట్ర స్థాయిలో ఏర్పాటైన జేఏసీకి అనుబంధంగా చిలుకనగర్ లో మంగళవారం వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వివిధ బీసీ కుల సంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం చిలుకనగర్లోని నెర్ధం బ్యాంక్ ట్ హాల్లో నిర్వహించడం జరిగింది.పలువురు వక్తలు మాట్లాడుతూ...రాజ్యాంగంలో రిజర్వేషన్లపై పరిమితులు విధించలేదని,స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి బీసీల బతుకులు మరలేదని,బీసీల బతుకులు మారాలంటే జనాభా దామాషా ప్రకారం రాజ్యాధికారంలో మెమెంతో,మాకంత వాటా కావాలని, బీసీల భవిష్యత్ తరాల కోసం ఎంతటి పోరాటానికి అయిన సిద్ధం కావాలని,ఇదే సరైన తరుణమని పేర్కొన్నారు.రాష్ట్ర స్థాయిలో 42 శాతం బీసీల రిజర్వేషన్ల సాధన కోసం ఏర్పాటైన కార్యాచరణ సమితి (జేఏసీ)కి అనుబంధంగా చిలుకనగర్ బిసి-జేఏసీ,36 మంది సభ్యులతో ఏర్పాటు చేశామని,ఉప్పల్ నియోజకవర్గంలోని మిగితా తొమ్మిది డివిజన్లలో ఇదే విధంగా కమిటీలను వేస్తామని తెలిపారు.ఉప్పల్ నియోజకవర్గం జేఏసీ నాయకులు,నెర్ధం భాస్కర్ గౌడ్,9948964536,



దేవసాని బాలచందర్ 098854 56388, అంబటి జగదీష్ ముదిరాజ్ తెలియచేశారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర కార్యచరణ సమితి ఇచ్చిన కార్యక్రమాలను,ఉప్పల్ నియోజకవర్గంలో చేపట్టి, 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు ఈ పోరాటం ఆగదని తెలియజేశారు

# పార్కు స్థలం కబ్జాలపై రాజేంద్రనగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ కొరడా



**ఈసా కాలువబఫర్ జోన్,జనచైతన్య ఫేజ్ -2లోని పార్కుల్లో ఆక్రమణల తొలగింపు..**
**అక్రమ నిర్మాణాలపై జిహెచ్ఎంసి ఉక్కు పాదం..**

**రాజేంద్రనగర్,అక్టోబర్14,(సూర్యరేఖ)** పార్కు స్థలాల ఆక్రమణపై రాజేంద్రనగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఉక్కుపాదం మోపింది. అక్రమంగా నిర్మించిన నిర్మాణాలు కూల్చి వేసింది. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో విస్తరించి ఉన్న ఈసా కాలువ బఫర్ జోన్ తోపాటు ఉప్పర్ పల్లి జనచైతన్యపేజ్-2లోని పార్కులను కబ్జా చేసి నిర్మించిన



ఆక్రమణలను మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులు నేల మట్టం చేశారు.హిమాయత్ సాగర్ నుంచి అత్తాపూర్ వరకు గల ఈసా కాలువకు ఇరువైపులా కబ్జాదారులు చిన్న చిన్న నిర్మాణాలు చేపట్టి బఫర్ జోన్ ను కబ్జా చేశారు.ఎక్కువగా జన చైతన్య పేజ్ -2 వద్ద బఫర్ జోన్ తోపాటు పార్కు స్థలాలను కబ్జా చేసి ప్లాట్లుగా మార్చాలని ప్రయత్నించారు.సమాచారం తెలుసుకున్న రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్



బి.సురేందర్ రెడ్డి ఆదేశాలతో టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీధర్,సెక్షన్ ఆఫీసర్ విశాల్ రెడ్డి,లు తమ సిబ్బందితో కలిసి సుమారు 700ల గజాల స్థలంలో ఉన్న ఆక్రమణలను తొలగించారు.ఈసా కాలువ బఫర్ జోన్,పార్కు స్థలాలలో ఎలాంటి ఆక్రమణలను ప్రోత్సహించేది లేదన్నారు.ప్రభుత్వ స్థలాలను కాపాడటంలో జీహెచ్ఎంసీ ముందుండి పనిచేస్తుందన్నారు.

# మరికల్ లో పర్యటించిన జిల్లా కలెక్టర్







**నారాయణపేట,అక్టోబర్14(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండలంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మంగళవారం పర్యటించి మండలంలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు.మరికల్ మండల కాంప్లెక్ లో జరిగిన పంచాయతీ కార్యదర్శులతో మండలంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై సమీక్షించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో మండలం వెనకబడి ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు.గ్రేండింగ్ పూర్తయిన ఇండ్ల నిర్మాణ పనులను వెంటనే ప్రారభించాలని ఆదేశించారు. ఇండ్ల నిర్మాణాలలో మండల పనితీరు మెరుగు పర్చేందుకు అధికారులు సిబ్బంది సమన్వయంతో ముందుకుసాగాలన్నారు. అనంతరం కలెక్టర్ మండలంలోని తీలేరు గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు.నిర్మాణ పనులను వేగిరం చేయించాలని అధికారులకు సూచించారు.దశల వారీగా ఇండ్ల బిల్లుల చెల్లింపు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.అయితే లబ్దిదారుల ఆధార్ అప్ డేట్ లేనందున కొందరికి డబ్బులు చెలించడం ఆలస్యం అవుతున్నాయని తెలుపగా ఆధార్ అప్ డేట్ లబ్ధిదారులను బ్యాంక్ కు తీసుకెళ్లి ఎంపీసిఎస్ ఫార్మ్ అందజేయాలనీ హౌజింగ్ పీడీ శంకర్ కు ఆమె సూచించారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులపై నిర్లక్ష్యం వహించరాదని,పంచాయతీ సెక్రటరీలు ఉదయం8 గంటలలోపు విధులకు హాజరైనప్పుడే గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయన్నారు.ప్రతి పంచాయతీ సెక్రటరీ సమయపాలన పాటించాలని లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.పారిశుద్ధ కార్యక్రమాలపై నిర్లక్ష్యం చేసిన కార్యదర్శులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను కలెక్టర్ ఆదేశించారు.పంచాయతీ కార్యదర్శులకు తమ తమ గ్రామాలపై పూర్తిస్థాయి అవగాహన ఉండాలని, గ్రామాభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు ముఖ్య పాత్రఅని చెప్పారు.మండల కాంప్లెక్స్ లో మొక్కలు నాటక పోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తంచేశారు.వర్షాలు కురుస్తున్నాయని ఇప్పుడే మొక్కలు నాటాలని సూచించారు. అనంతరం గ్రామంలోని హెల్త్ సబ్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.సబ్ సెంట ర్ లో పనిచేస్తున్న మొత్తం సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు.గత నెల జరిగిన ప్రసవాల వివరాలు ఈడీడీ నమోదును పరిశీలించారు. ప్రభుత్వ దవాఖానాలలోనే ప్రసవాలు చేసుకునే విధంగా గర్భిణీలకు అవగాహన కల్పించాలని తెలిపారు.శ్యామ్ మ్యామ్ పిల్లలు ఎంత మంది ఉన్నారని.? పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసేందుకువెళ్తున్నారా.? లేదా? అని ఏ ఎన్ ఎంలను ప్రశ్నించారు.

**-భారత్ భారత్ మాలపై ఆరా..**

భారత్ మాలలో భాగంగా మరికల్ కు సంబంధించి ఎంత మంది భూములను కోల్పోతున్నారని,వాటి వి వరాలపై కలెక్టర్ ఆరా తీశారు.భూములు కోల్పోయిన వారిలో ఎంత మంది ద్వారా అక్విటెన్స్ తీసుకు న్నారని తహసీల్దార్ ను ప్రశ్నించగ ఇంకా పెండింగ్ లో ఉన్నాయని తెలిపిన తహసిల్దార్ పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇకపై అత్యవసరం పరిస్థితులలోనే సిబ్బందికి సెలవులు ఇవ్వాలని ఆదేశించారు. భూభారతిలో ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? వాటిలో ఎన్ని క్లియర్ చేశారు ఇంకాఎన్ని పెండింగ్ లో ఉన్నాయి ? అని పెండింగ్ దరఖాస్తులను త్వరగా క్లియర్ చేయాలని ఆదేశించారు.తహసీల్దార్ పరిధి లో ఉన్నవాటిని వెంటనే క్లియర్ చేసి పంపాలాన్నారు

# జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటిన జీ.రామ్మోహన్ రావు

**సన్మానించిన బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు..**



**మణికొండ,అక్టోబర్14(సూర్యరేఖ)** మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.రామ్మోహనరావు బాల్ బ్యాడ్మింటన్ క్రీడలో అపూర్వమైన ప్రతిభను కనబరుస్తున్నారని మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ముఖ్య సలహాదారుడు అందె లక్ష్మణ్ రావు అన్నారు.ఈ నెల 8 నుంచి 12 వరకు గుజరాత్ సూరత్ నగరంలో 4 వ నేషనల్ వెటరన్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఛాంపియన్ షిప్ సూరత్ 2025 పేరిట జాతీయ స్థాయి మాస్టర్స్ వెటర్న్ స్పోర్ట్స్ మేట్ నిర్వహించారు.ఈ క్రీడలకు పలు రాష్ట్రాల నుంచి 600 మందికి పైగా అథ్లెటిక్స్ లలో పాల్గొన్న అథ్లెటీస్,వాకింగ్ ట్యాక్ లలో ప్రతిభ కనబరిచారు.మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో రామ్మోహన రావు 11.5 మీటర్స్ షాట్ పుట్ త్రోలో పాల్గొని రెండవ స్థానాన్ని కైవసం చేసుకొని వెండి పథకం సాధించారు. ఈ మేరకు మంగళ వారం ఆయనను పలువురు సన్మానిం చారు.ఈ సందర్భం గా రామ్మోహన్ రావు ను అసోసియేషన్ తరపున సన్మానించా రు. ఈ సందర్భంగా అందె లక్ష్మణ్ రావు మాట్లాడుతూ.. ఇలాంటి మరెన్నో పోటీల్లో రామ్మోహన్ రావు సత్తా చాటాలని ఆకాంక్షించారు.ఆయన ప్రతి సారి ఆడే క్రీడలో వైవిధ్యతను కనబరుస్తా రని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ చీఫ్ పాట్రను ఆలస్యం నవీన్ కుమార్,ముఖ్య కార్యదర్శి వీ.శ్రీనివాస్ రావు,కోశాధికారి హరి హరనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపేటలో చీఫ్ మినిస్టర్ కప్ కు దరఖాస్తుల ఆహ్వానం

**నారాయణపేట,అక్టోబర్14(సూర్యరేఖ):** రాష్ట్ర క్రీడల డైరెక్టర్ ఆదేశాల ప్రకారం చీఫ్ మినిస్టర్ కప్ - 2025 -26 నారాయణపేటలో నిర్వహించ డం జరుగుతుందని జిల్లా యువజన క్రీడల అధికారి కార్యాలయ అధికారి వెంకటేశ్ శెట్టి వెల్లడించారు.ఈ మేరకు ఆసక్తి కలిగిన రిటైర్డ్ పిడిఎస్/ పిఈటిలు,మాజీ జాతీయ క్రీడాకారులు,ప్రస్తుత జాతీయ క్రీడాకారుల పేరు,హెూదా,క్రీడా పేరు,ఫోన్ నెం,గ్రామ పంచాయతి మండల్ జిల్లా వివరాలను సమర్పించాలని స్పోర్ట్స్ వివరించారు. ఈ మేరకు బుధవారంలోపు సంప్రదించాలన్నారు.మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 9490409900 లలో సంప్రదించాలన్నారు.

## ఔరంగాబాద్ తాండలో కన్నీటి పర్వం

**మానవత్వాన్ని చాటిన గంగా నాయక్ యూత్ అసోసియేషన్...**




**రామాయంపేట అక్టోబర్ 14 (సూర్య రేఖ)** ఔరంగాబాద్ తాండలో మృతురాలు బానోత్ రంగి అంత్యక్రియలు గ్రామాన్ని శోకసముద్రంలో ముంచేశాయి.గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం తుదిశ్వాస విడిచిన ఆమె మరణం గ్రామమంతట దుఃఖఛాయలు నింపింది.కన్నీటి మధ్య అంత్యక్రియలు జరగగా,గ్రామ పెద్దలు,బంధువులు,స్థానికులు అంతా ఒక్కటై కుటుంబానికి ధైర్యం చెప్పేందుకు ముందుకొచ్చారు.ఈ సందర్భంలో గంగా నాయక్ యూత్ అసోసియేషన్ సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు.మృతురాలి కుటుంబానికి అండగా నిలిచి,దహన కార్యక్రమాల కోసం యూత్ తరపున రూ.3,100 ఆర్థిక సహాయం అందజేశారు.యూత్ అధ్యక్షుడు ఎన్.సూర్య ఉపాధ్యక్షుడు డి.రాజు స్వయంగా హాజరై సహాయాన్ని అందజేసి కుటుంబాన్ని పరామర్శించారు.గ్రామ పెద్దలు,యూత్ సభ్యుల ఈ సేవా భావాన్ని అభినందించారు.గ్రామంలో వారి సహకారం ప్రశంసలపాలైంది. మానవత్వమే పెద్ద మతమని చాటిచెప్పిన గంగా నాయక్ యూత్ అసోసియేషన్ ఉదారత అందరికీ ఆదర్శంగా నిలిచింది.

## ఒప్పంద సేవల పద్ధతిలో పోస్టుల భర్తీకి ఈ నెల 18న వాక్-ఇన్-ఇంటర్వ్యూ

**జిల్లా ఆసుపత్రుల ప్రధాన కార్యాలయం పర్యవేక్షకులు డాక్టర్ ఎం.కోటేశ్వర్**

**మంచిర్యాల,అక్టోబర్14(సూర్యరేఖ)**తెలంగాణ వైద్య విధాన పరిషత్,జిల్లా ఆసుపత్రుల ప్రధాన అధికారి కార్యాలయం పరిధిలోని ఆసుపత్రులలో ఒప్పందసేవల పద్ధతిన పని చేసేందుకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా ఆసుపత్రుల ప్రధాన కార్యాలయం పర్యవేక్షకులు డాక్టర్ ఎం.కోటేశ్వర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.8 సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులు (2 జనరల్ మెడిసిన్,1 గైనకాలజిస్ట్,2 అనస్తీషియాలజీ,1 పల్మనరీ మెడిసిన్,2 పీడియాట్రిక్స్) పోస్టులు భర్తీ చేయడం జరుగుతుందని,అభ్యర్థులు ఎంబిబిఎస్ తో పాటు సంబంధిత స్పెషలిటీలో డిగ్రీ/డిప్లమా కలిగి ఉండి మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో నమోదు కాబడి ఉండాలని తెలిపారు.ఆసక్తి,అర్హత గల అభ్యర్థులు ఈ నెల 18వ తేదీ ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఎఫ్-24 లో గల జిల్లా ఆసుపత్రుల ప్రధాన కార్యాలయంలో పూర్తి ఒరిజినల్ సర్టిఫికెట్స్,జిరాక్స్ ప్రతులతో హాజరు కావాలని,ఇతర వివరాలకు వెబ్ సైట్ లో సంప్రదించవచ్చని తెలిపారు.

## దొంగలు బాబోయ్ దొంగలు.



**కామారెడ్డి,అక్టోబర్14(సూర్య రేఖ)** కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండల కేంద్రంలో తాళం వేసి ఉన్న ఇంట్లో గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడిన ఘటన వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే భిక్కనూరు మండల కేంద్రంలోని చంద్రశేఖర్ శర్మ మూడు రోజుల క్రితం ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ లో ఉన్న బంధువుల ఇంటికి వెళ్లారు.ఇదే ఆదునుగా భావించి ఇంటికి వేసిన తాళాలను గుర్తుతెలియని దుండగులు పగుల కొట్టి లోనికి ప్రవేశించారు.గుణపంతో బీరువా తాళాలు పగలగొట్టి సీక్రెట్ అల్మారాలో దాచి ఉంచిన 15 తులాల విలువచేసే బంగారు నగలతో పాటు రూ.50 వేల రూపాయల నగదును దోచుకెళ్లిపోయారు.యజమాని సోదరుడు ఆదివారం ఇంటికి చేరుకోగా వేసిన తాళాలు పగలగొట్టి దర్వాజాలు తెరిచి ఉండడం చూసి ఒక్కసారిగా షాక్కు గురైయ్యాడు.వెంటనే ఈ విషయాన్ని హైదరాబాద్ లో ఉన్న తన అన్నయ్యకు వదినలకు చెప్పడంతో పాటు స్థానికుల సహకారంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు స్థానిక పోలీసులు చుట్టుపక్కల ఉన్న సిసి ఫుటేజ్ లను పరిశీలిస్తున్నారు. దొంగతనానికి పాల్పడిన వారిని పట్టుకునేందుకు కావలసిన ఆధారాలంటే నుంచి సేకరించి పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు.ఇటీవల కాలంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో పరిసరాల ప్రాంతాల్లో దొంగతనాలు జరుగుతుండటంతో పోలీసులకు కంటిమీద కునుకు లేకుండా పోయింది.కామారెడ్డి జిల్లాలో ప్రతిరోజు ఏదో ఒక గ్రామంలో దొంగలు పడి అందిన కాడికి దోచుకెళ్తున్నారు.

# కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన.. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి





**కొల్చారం,అక్టోబర్14(సూర్యరేఖ)**సంచులు లేవు.. తాళ్లు లేవు..ఆగ మేఘాల మీద ప్రజా ప్రతినిధులు లేకుండా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల ప్రారంభం మీద ఉన్న ఉత్సాహం కొనుగోళ్ల మీద లేదని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు.మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని కొంగోడు నాయిడు జలాల్పూర్,అంశాన్ పల్లి కొల్చారం వరిగుంతం అప్పజిపల్లి పోతంశెట్టిపల్లి గ్రామాలలో సొసైటీల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...జిల్లాకు గత సీజన్ కి సంబంధించి సన్నవడ్ల బోనస్ ముప్పై రెండు కోట్ల రూపాయలను, అలాగే నర్సాపూర్ నియోజకవర్గానికి సంబంధించి ఎనిమిది కోట్ల రూపాయల బోనస్ ను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రైతులకు చెల్లించాలన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఇప్పటికే గతనెల కురిసిన అకాల వర్షాల అతివృష్టి కారణంగా చేతి కొచ్చిన పంటలన్నీ నీట మునిగి రైతులు పుట్టెడు దుఃఖంలో ఉన్నారని ..రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఎలాంటి ట్రాన్స్పోర్టు ఇబ్బందులు కలగకుండా అదిధికారులు చూడాలన్నారు.కొనుగోలు కేంద్రాల ధాన్యంవద్ద పెండింగ్ లేకుండా లోడింగ్ అన్ లోడింగ్ త్వరగా చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్రం వద్ద సంచులు సుతిల్లు మిషన్లు అందుబాటులో ఉంచాలన్నారు కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి డబ్బులు వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు,గత సీజన్ లో రైతులకు ఎరువులు దొరకక రాత్రింబవళ్ళు కేంద్రాల చుట్టూ తిరిగినా ప్రభుత్వం సరిపడ ఎరువులు అందించలేదన్నారు ఇటీవల కురిసిన అకాల వర్షాలవల్ల సింగూరు డ్యాంలోనుండి నీళ్లను వదలడం వల్ల చాలా గ్రామాల్లో రైతులు తమ చేతికి వచ్చినటువంటి పంటలన్నీ నీట మునిగిపోవడం జరిగిందన్నారు. ఇందుకు గాను పంట నష్టాన్ని అంచనా వేయడానికి కేంద్రం నుండి ప్రత్యేక బృందం జిల్లాకు రావడం జరిగిందన్నారు.ఎక్కడ నాయకులు వారిని మెదక్ చుట్టు పక్కల పరిసర ప్రాంతాల్లో నామ మాత్రంగా తిప్పి ..ఇక్కడ నర్సాపూర్ నియోజకవర్గం లోని కొల్చారం చిలప్ చేడ్,హత్నూర మండలాలలో జరిగిన పంట నష్టాన్ని పరిశీలించకపోవడం బాధాకరమని గుర్తుకుచేశారు.కావున పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేల రూపాయల చొప్పున నష్ట పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగి రమేష్ కుమార్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాంపల్లి గౌరిశంకర్ గుప్తా,మండల యువత అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు,మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యంగారి సంతోష్ కుమార్ నరేందర్ రెడ్డి వేమారెడ్డి కుక్కునూరు సత్యనారాయణగౌడ్ ఇంద్రసేనారెడ్డి,రమణ ముదిరాజ్ ముత్యం ప్రవీణ్ కుమార్ చిట్యాల యాదయ్య యాదగౌడ్ గౌరీ శంకర్ శ్రీకాంత్ రెడ్డి మోత్కు మల్లేశం భాను ప్రకాష్ రెడ్డి అరె రవీందర్ సాయిని సిద్ధిరాములు నెల్లి కిష్టయ్య,సొసైటీ చైర్మన్లు నాగూరి మనోహర్ మన్నె రాములు చిన్నారం ప్రభాకర్ గిర్ధవర్ ప్రభాకర్ ఎంపీడీవో రహమతు ఉన్నిసా మండల వ్యవసాయ అధికారి శ్వేతకుమారి ఏఈఓలు నిరోష స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు ఉత్పత్తుల నివారణ, సీపీఆర్ పై అవగాహన సదస్సు







**ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా పొగాకు రహిత ప్రచారోద్యమం**

**మందమర్రి,అక్టోబర్14(సూర్యరేఖ)** యువత పొగాకు దూరంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని డాక్టర్ రమేష్,డాక్టర్ మానసలు అన్నారు.ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా పొగాకు రహిత యువత ప్రచారోద్యమం అలాగే జీవనం కాపాడడానికి సీపీఆర్ ఎలా చేయాలని వైద్యులు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు.పొగాకు దుష్ప్రభావాల నుండి యువతను కాపాడే లక్ష్యంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.అనిత ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ రమేష్,డాక్టర్ మానసలు పాల్గొని సీపీఆర్ ఎలా చేయాలో,మనిషి రూపంలో ఉన్న బొమ్మ సహాయంతో ప్రత్యక్షంగా సిపిఆర్ చేసి వైద్య సిబ్బందికి చూపించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సీపీఆర్ ద్వారా వ్యక్తిని బ్రతికించవచ్చని వీటి గురించి ఆరోగ్య కార్యకర్తలు స్వచ్ఛంద సంస్థలు,యువత, కళాశాల విద్యార్థులకు అవగాహన ఉండాలని, దీని ద్వారా ప్రజలలో అవగాహన కలిగించి మరణాలు లేకుండా చేయాలని కోరారు.అలాగే ఆరోగ్యవంతమైన యువత దేశాభివృద్ధికి కీలకమని ధూమపానం పొగాకులాంటి వ్యసనాలకు అలవాటు పడ్డవారు వెంటనే మానుకోవాలని సూచించారు.ప్రతి ఏడాది చాలామంది పరోక్షంగా సిగరెట్ పొగా పీల్చడం ద్వారా ఊపిరితిత్తుల క్యాన్సర్ గుండె జబ్బులు సంభవించి మరణిస్తున్నారని పొగ తాగే వారిలో గొంతు క్యాన్సర్ దారుణంగా పెరుగుతోందని హెచ్చరించారు. ధూమపానం తాగే వారి కంటే పొగ పీల్చే వారు సైతం ప్రమాదాల బారిన పడే అవకాశముందని స్పష్టం చేశారు.పొగాకు వాడకం అభివృద్ధికి ఆటంకం అని నినాదంతో జిల్లాలో జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. తంబాకు గుట్కా సిగరెట్టు బీడీ,మత్తులాంటి పదార్థాలకు దూరంగా ఉండాలని వీటి ద్వారా ఎంతో హానికరమైన పొగ వలన మన శరీరంలోని అవయవాలు అన్ని నష్టపోతాయని తెలిపారు.ఆరోగ్య కార్యకర్తలు తమ పరిధిలోని పట్టణ,గ్రామీణ ప్రాంతాలలో తిరిగే సమయంలో పొగాకు వాడడం వలన వచ్చే దుష్ప్రభావాలను ప్రజలకు,యువతకు తెలిసేలా వారికి అవగాహన కల్పించాలని,అలాగే సీపీఆర్ పైన యువతకు అవగాహన కల్పించాలని ఆశ ఆరోగ్య కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ లింగారెడ్డి,జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్,ఆశ ఆరోగ్య కార్యకర్తలు,వైద్య సిబ్బంది,పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# పేదలకు సాయం చేసేందుకు కృషి

## – ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**కొల్చారం,అక్టోబర్14(సూర్య రేఖ):** పేదలకు ఆర్థిక సాయం అందించేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తెలిపారు. కొల్చారం మండలానికి చెందిన ఎర్రోళ్ల మమతకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.36 వేల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు మంగళవారం నర్సాపూర్ పట్టణ క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు.ఈ కార్యక్రమంలో కొల్చారం మండలం యువత విభాగం అధ్యక్షులు తుంకుల పల్లి సంతోష్ రావు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## నారాయణపేట కేజీబీవీలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం

**పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్**




**నారాయణపేట,అక్టోబర్14(సూర్యరేఖ):**నారాయణపేట జిల్లా కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో "అంతర్జాతీయ బాలికా దినోత్సవం" మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ.. కంటికి రూపం ఇంటి దీపం.మమతకు అపురూపం..నిండు గుండెకు ఆడపిల్లే మణిదీపం.. అమ్మ కావాలి..భార్య కావాలి..సోదరి కావాలి..మరి కూతురు ఎందుకు వద్దు..అని వ్యాఖ్యానించారు.బాలికల హక్కుల భద్రతపై దేశానికి విద్యార్థులే రేపటి పౌరులు గా ముందడుగులో ఉండాలని,ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదివి మంచి హోదాలో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సెల్ లక్ష్మిపతి గౌడ్,సీనియర్ అడ్వకేట్ నందునమాజీ యామిని (ప్రిన్సిపాల్) తిరుపతయ్య (డిసిపిఓ) పోలీసు అధికారి బాలస్వామి,అండ్ పారాలీగల్ వాలంటీర్స్ రూపిక ఉపాధ్యాయులు విద్యా ర్థులు పాల్గొన్నారు.

## మీ స్వరం - మీ దార్శనికత - మా భవిష్యత్తు

**రాష్ట్ర సమాచార పౌర సంబంధాల కమిషనర్ ప్రియాంక**

*తెలంగాణ రైజింగ్ విజన్ 2047 సిటిజన్ సర్వేలోపాలుపంచుకోండి :
https://www.telangana.gov.in/telanganarising/

TELANGANA RISING 2047
Take Citizen Survey Now

**మంచిర్యాల,అక్టోబర్14(సూర్యరేఖ)**తెలంగాణ రైసింగ్ విజన్ 2047లో భాగంగా మీ స్వరం - మీ దార్శనికత - మా భవిష్యత్తు' నినాదంతో రాష్ట్ర పౌరులు రాష్ట్ర పురోగతిని ఊహించుకునే అంశాన్ని ప్రభుత్వంతో పంచుకోవాలని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల కమిషనర్ ప్రియాంక మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.2047 నాటికి భారతదేశం 100 సంవత్సరాల స్వాతంత్రం జరుపుకునే నాటికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధి, రూపొందించే దీర్ఘకాలిక రోడ్డు మ్యాప్-తెలంగాణ రైసింగ్ విజన్-2047 అంశాలతో డాక్యుమెంటరీ తయారీలో భాగస్వామ్యం పొందేలా సిటిజన్ సర్వే చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈ నెల 10వ తారీఖున ప్రారంభమైన ఈ సర్వేలో రాష్ట్ర ప్రజలు ఎన్ఆర్ఐలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని,రాష్ట్రంలోని ప్రతి ఉద్యోగి ఈ సర్వేలో పాల్గొని తమ విలువైన సలహాలు,సూచనలు అందించాలని తెలిపారు.ఈ నెల 25వ తేదీ వరకు జరిగే విజన్ 2047 సర్వేలో ఉద్యోగులందరూ పాల్గొనడంతో పాటు ఈ సర్వే లింక్ ,క్యూఆర్ కోడ్ లను తమ కార్యాలయాలలో ప్రదర్శించడంతో పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు.రానున్న రోజులలో రాష్ట్రాన్ని అభివృద్ధి,సంక్షేమ రంగాలలో అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రభుత్వం రూపొందిస్తున్న తెలంగాణ రైజింగ్ విజన్-2047 డాక్యుమెంటరీని రూపొందించడంలో ప్రతి రాష్ట్ర పౌరుడు భాగస్వామ్యమై సిటిజన్ సర్వేలో పాల్గొని తమ ఆలోచనలను పంచుకోవాలని తెలిపారు.

## నారాయణపేట జిల్లా స్థాయి ఎస్జిఎఫ్ కరాటే సెలక్షన్స్




**నారాయణపేట,అక్టోబర్14(సూర్య రేఖ):**మక్తల్ పట్టణం లైన్స్ క్లబ్ గ్రౌండ్లో నారాయణపేట జిల్లా స్థాయి ఎస్జిఎఫ్ కరాటే సెలక్షన్స్ నిర్వహించడం జరిగింది.డివైఎస్ఓ వెంకటయ్య ఆధ్వర్యంలో ఈ సెలక్షన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డ్రాగన్ షోటోఖాన్ కరాటే స్పోర్ట్స్ వారి విద్యార్థులు పాల్గొని నారాయణపేట జిల్లా విద్యార్థులు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది.అండర్14 ఇయర్స్ బాలుర-35కేజీ విభాగంలో టి సూర్య అండర్ 14 ఇయర్స్ -45 కేజీ విభాగంలో తాఖీ బాబా బాలికల విభాగంలో -42 టి.అక్షర,అండర్ 17ఇయర్స్ బాలికల -68కేజీ విభాగంలో ఎంపికయ్యారని కరాటే వ్యవస్థాపకులు షిహాన్ సలాంబిన్ ఉమర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కరాటే వైస్ ప్రెసిడెంట్ కే అంజన్ ప్రసాద్,మాస్టర్ సి అంబ్రెష్ మాస్టర్,టోర్నమెంట్ ఇంచార్జ్ మహమ్మద్ సలీం,కరాటే కోచ్ అశోక్,కరాటే మాస్టర్లు అనిల్,తాయప్ప ధర్మేంద్ర,శివకుమార్,నవీన్,శ్రీనివాస్,ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

# సంచలనం సృష్టించిన గిరిజన మహిళ హత్య






**- కేసును చేదించిన పోలీసులు...**

**వెలుగులోకి సంచలన నిజాలు...**

**కౌల్చారం,అక్టోబర్14(సూర్య రేఖ):** మెదక్ జిల్లాలోని కౌల్చారం మండలం ఏడుపాయలకు వెళ్లేదారిలో సంచలం సృష్టించిన గిరిజన మహిళ హత్య కేసుపై జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు జిల్లా ఎస్పీ కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు.మెదక్ మండలం చిట్యాల జాన్కంపల్లి సంగాయిగూడ తాండకు చెందిన గిరిజన మహిళ కమలను గుర్తు తెలియని దుండగులు ఈ నెల11వ తేదీన ఏడుపాయల వెళ్లే దారిలో గాలి అనిల్ కుమార్ వెంచర్ వెనకాల ఉన్న నిర్మానుష్య ప్రాంతంలో అత్యాచారం చేసి వివస్త్రను చేసి చీరతో చెట్టుకు కట్టేసి వెళ్లిపోయారు.11వ తేదీన 100 నంబర్ కాల్ వచ్చిందని సమాచారంతో మహిళను ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి చికిత్స కోసం తీసుకెళ్లడం జరిగిందని అన్నారు.ఈ కేసులో ఇద్దరు డీఎస్పీలు ముగ్గురు సీఐలు,7 మంది ఎస్సైలు,సీసీఎస్ బృందం,ఐడి పార్టీలు రంగంలో దిగి సీసీ కెమెరాల నిఘా ద్వారా పాత నేరస్తునిగా గుర్తించామని ఎస్పీ తెలిపారు. నిందితుడు వట్పల్లి మండలం అంబాజిగూడకు చెందిన ఫకీర్ గా గుర్తించి అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టామన్నారు. ఇతడు గతంలో కూడా ఒక మహిళను హత్య చేశాడని,మరో రెండు కేసులు కూడా ఉన్నట్లు ఎస్పీ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీతోపాటు అడిషనల్ ఎస్పీ మహీందర్ డీఎస్పీ ప్రసన్న కుమార్,మెదక్ రూరల్ సీఐ జార్జ్, ఎస్సైలు అహ్మద్ మొయినుద్దీన్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తే సహించం

**ఆన్లైన్ హాజరు,60 ఏండ్లు నిండితే తొలగిస్తామన్నా ప్రభుత్వ విధానం మార్చుకోవాలి**

**పెండింగ్లో ఉన్న బిల్లులు,వేతనాలు వెంటనే చెల్లించాలి**


**ఈ నెల 16,17 న జిల్లా వ్యాప్తంగా ఎంఈఓ కార్యాలయల వద్ద ధర్నాలు**

**సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్**




**మంచిర్యాల,అక్టోబర్14(సూర్యరేఖ)** మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించకపోగా పెండింగ్లో ఉన్న బిల్లులు కూడా సకాలంలో చెల్లించకుండా మధ్యాహ్న భోజన కార్మికులను తొలగిస్తామంటూ ప్రభుత్వ అధికారులు ఇబ్బందులకు గురి చేయడం సరైనది కాదని సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు కామ్రేడ్ దాసరి రాజేశ్వరి అధ్యక్షతన మధ్యాహ్న భోజన కార్మిక సంఘం (సిఐటియు) మంచిర్యాల జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ హాజరై మాట్లాడుతూ. పేద విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పెట్టేటువంటి నిర్వాహకుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందని ఆరోపించారు. నెలలు గడిచినా ప్రభుత్వాలు బిల్లులు చెల్లించడం లేదని ఇప్పటివరకు 9,10వ తరగతి విద్యార్థుల బిల్లులు 5 నెలలుగా పెండింగ్లో ఉన్నాయని,2 నెలల జీతాలతో పాటు 7 నెలల కోడిగుడ్ల బిల్లులు పెండింగ్లో ఉన్నాయని,ఒకవైపు ప్రభుత్వాలు బిల్లులు చెల్లించకుండా మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల హాజరును ఆన్లైన్ లో చేయాలంటూ,60 ఏళ్లు పైబడిన వాళ్లను తొలగిస్తామని అధికారులు బెదిరించడం సరికాదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు కార్మికులకు ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రతి కార్మికురాలికి నెలకు రూ.10 వేల రూపాయలు వేతనంగా చెల్లించాలని,పెరిగిన ధరల కనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని ప్రతి కార్మికురాలికి ఈపీఎఫ్,ఈఎస్ఐ ఉద్యోగ భద్రత ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని అధికారుల బెదిరింపులు,అక్రమ తొలగింపులు ఆపాలనీ డిమాండ్ చేశారు.ఈ నెల16,17 న జిల్లా వ్యాప్తంగా ఎంఈఓ కార్యాలయల వద్ద నిర్వహిస్తున్న ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మాజీ జిల్లా కార్యదర్శి సంకె రవి,జిల్లా నాయకులు చల్లూరి దేవదాస్ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా కార్యదర్శి ఎండి రఫీయా,జిల్లా కమిటీ సభ్యులు సరిత లక్ష్మి వరలక్ష్మి తార అరుణ రభీయా ఒదెమ్మ దుర్గక్క గట్టక్క కళ సత్తక్క సవిత,పుష్ప పద్మ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులుగా కైలాస్ శ్రీనివాసరావు



**కామారెడ్డి,అక్టోబర్14(సూర్య రేఖ)** కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులుగా కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన తాజా డీసీసీ అధ్యక్షులు కైలాస శ్రీనివాసరావును మరోసారి జిల్లా అధ్యక్ష పదవికి ఎన్నిక చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు.మంగళవారం నాడు సంఘటన సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీని ప్రక్షాళన చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి ఎన్నిక కోసం కామారెడ్డి నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశం కామారెడ్డిలో నిర్వహించారు.అధ్యక్ష పదవి కోరుకునే వారి ద్వారా దరఖాస్తులను ఆహ్వానించారు.ఏఐసీసీ అబ్జర్వర్ రాజ్ పాల్ కరోలా ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించి అభిప్రాయాలు తెలుసుకున్నారు. జిల్లాలోని ఆయా మండలాల అధ్యక్షులు జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షులు కైలా శ్రీనివాస్ రావు గుప్తను ఏకగ్రీవంగా పేరును తీర్మానం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్యాలీ మాట్లాడుతూ.. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని కామారెడ్డి జిల్లాలో ముందుకు నడిపించిన వ్యక్తి కైలా శ్రీనివాసరావు అని కొనియాడారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాలంటే కైలాస్ శ్రీనివాసరావును తిరిగి కామారెడ్డి జిల్లా అధ్యక్షునిగా నియమించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు,యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## చేపల వేటకు వెళ్లి గల్లంతైన సురేష్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ



**కౌల్చారం,అక్టోబర్14(సూర్య రేఖ):**ఘనపూర్ ఆనకట్ట దిగువ భాగంలో మంజీరా నదిలో చేపల వేటకు వెళ్లి నదిలో పడి గల్లంతైన అప్పాజీపల్లి గ్రామానికి చెందిన బుడ్డెన్నోళ్ల సురేష్ కుటుంబ సభ్యులను నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి మంగళవారం పరామర్శించారు. సోమవారం సాయంత్రం మంజీరా ప్రవాహం తగ్గడంతో ఆనకట్ట దిగువ భాగంలోని నది పాయల్లో చేపలు పట్టడానికి వెళ్లి అదుపుతప్పి నదిలో పడి గల్లంతయ్యాడు.సోమవారం సాయంత్రం నుంచి కౌల్చారం ఎస్ఐ మహమ్మద్ మొయినుద్దీన్,ఎన్డీఆర్ఎఫ్ బృందాలచే గాలింపు చర్యలు చేస్తున్నారు.ఈ విషయం తెలియడంతో ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి ఘన్పూర్ ఆనకట్ట వద్దకు స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి వెళ్లి పరిశీలించారు.కుటుంబ సభ్యులను ఓదార్చారు.జిల్లా ఫైర్ అధికారి వేణు పూర్తి గాలింపు వివరాలను ఎమ్మెల్యేకు వివరించారు.మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాంపల్లి గౌరి శంకర్ గుప్తా,మండల యువత అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు,బిఆర్ఎస్ పార్టీ యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యం గారి సంతోష్ కుమార్,చిట్యాల యాదయ్య,యాదగౌడ్,గౌరీ శంకర్,మోత్కు మల్లేశం,అరె రవీందర్,సాయిని సిద్ధిరాములు,నెల్లి కిష్టయ్య,చలం యాదగిరి,సోమ నర్సింలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు గజినీ వెంకట్ గౌడ్,పోతంశెట్టిపల్లి నర్సింలు,మహేష్ గగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

**-అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.యాదగిరి**



**నారాయణపేట,అక్టోబర్14(సూర్య రేఖ):**నారాయణపేట జిల్లాలో పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.యాదగిరి అన్నారు.ఐక్య రైతు సంఘః ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్( రెవెన్యూ) ఎస్.శ్రీనుకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ..నారాయణపేట జిల్లా లో అత్యధికంగా పత్తి సాగు చేయడం జరిగిందని,వర్షాలు సరిగ్గా కురిసి పంట ఏపుగా పెరిగి పంట చేతికి వచ్చే సమయంలో అధిక వర్షాలకు పూత,పిందె రాలి పంట దిగుబడి సగానికి పడిపోయిందని అన్నా రు.చేతికి వచ్చిన పంటను అమ్ముకుందామంటే మార్కెట్లో అత్యధికంగా రూ.7500 నుండి అత్యల్పంగా రూ.4500 వరకు ధర చెబుతున్న రైతుకు సరాసరి రూ.5500 నుండి రూ.6000వరకు మాత్రమే ధర వస్తుందన్నారు.దీంతో రైతులు పెట్టిన పెట్టుబడి చేతికి రాక అప్పుల ఊబిలో కూరుక పోయే పరిస్థితి ఉందన్నారు.కావున వారిని ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి,కొండ నరసింహులు,సహాయ కార్యదర్శి బి నారాయణ ఉషప్పు నర్సిరెడ్డి నర్సింహులు చుక్కప్ప తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లాలో 49 వైన్సుకు 193 దరఖాస్తులు

**జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ హనుమంతరావు**



**కామారెడ్డి,అక్టోబర్14(సూర్య రేఖ)** 2025-2027 సంవత్సరానికి కామారెడ్డి జిల్లా మద్యం దుకాణాలకు 193 దరఖాస్తులు వచ్చాయని జిల్లా ఎక్సైజ్ సుపరిండెంట్ హనుమంతరావు తెలిపారు.ఇందులో భాగంగా కామారెడ్డి స్టేషన్ పరిధిలో 15 వైన్ షాపులకు 54 దరఖాస్తులు దోమకొండ స్టేషన్ పరిధిలో 8 షాపులకు 32 దరఖాస్తులు,ఎల్లారెడ్డి స్టేషన్ పరిధిలో 9 వైన్స్ లకు 44 దరఖాస్తులు,బాన్సువాడ స్టేషన్ పరిధిలో 10 వయసులకు 38 దరఖాస్తులు,బిచ్కుంద స్టేషన్ పరిధిలో 10 వైన్స్ షాపులకు 38 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.కామారెడ్డి జిల్లాలో మంగళవారం వరకు 49 వైన్సులకు 193 దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు.



# లిటిల్ హార్ట్స్ మౌళికి భారీ రెమ్యునరేషన్‌తో మైత్రీ సినిమా!


లిటిల్ హార్ట్స్ సినిమాతో నటుడు మౌళి భారీ క్రేజ్ తెచ్చుకున్నాడు. గతేడాదిలో 'హ్యాష్‌ట్యాగ్ 90%ం%' అనే వెబ్ సిరీస్‌తో యూత్‌కు బాగా దగ్గరైన మౌళి తన టైమింగ్ డైలాగ్స్‌తో గుర్తింపు సంపాదించాడు. హీరోగా తొలి సినిమా 'లిటిల్ హార్ట్స్'తో బాక్సాఫీస? వద్ద కాసుల వర్షం కురిపించాడు. ఇప్పుడు పెద్ద నిర్మాతలు కూడా తనతో ఒక సినిమా చేద్దాం అనుకునే రేంజ్‌కు చేరుకున్నాడు. కొత్త దర్శకులు కూడా ఇప్పటికే స్టోరీ చెప్పేందుకు రెడీ అవుతున్నారు. ఈ క్రమంలోనే ఒక భారీ నిర్మాణ సంస్థ నుంచి మౌళికి బిగ్ ఆఫర్ వచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. చిన్న సినిమాగా విడుదలైన లిటిల్ హార్ట్స్ బాక్సాఫీస్ వద్ద రూ. 40 కోట్లకు పైగానే కలెక్షన్స్ రాబట్టింది. ఓటీటీలో కూడా ఈ చిత్రం దూసుకుపోతుంది. దీంతో అతని మార్కెట్ కూడా పెరిగింది. ఇప్పుడు మౌళికి ఏకంగా మైత్రీ మూవీ మేకర్స్ నుంచి సినిమా ఆఫర్ ఇవ్వడమే కాకుండా అడ్వాన్స? కూడా ఇచ్చేశారని తెలుస్తోంది. ఏకంగా రూ. కోటి రెమ్యునరేషన్ కూడా వారు ఇస్తామని చెప్పినట్లు సమాచారం. కేవలం రెండో సినిమాకే ఈ రేంజ్ రెమ్యునరేషన్ ఇస్తామని చెప్పడం పెద్ద విషయమేనని చెప్పాలి. ఒక సినిమా హిట్ అయినప్పటికీ మరో ఛాన్స్ రావడం కష్టంగా ఉన్న ఈరోజుల్లో ఒక పెద్ద నిర్మాణ సంస్థ తన వద్దకే వచ్చి ఇలా ఆఫర్ ఇవ్వడం అంటే సాధారణ విషయం కాదు. దీనంతటికీ కారణం మౌళికి యూత్‌తో బాగా కనెక్ట్ ఉంది. సోషల్‌మీడియాలో భారీ ఇమేజ్ ఉంది. అందుకే తనకు మైత్రీ మూవీస్ సినిమా అవకాశం ఇచ్చినట్లు టాక్. ఈ సినిమా గురించి మరిన్ని వివరాలు త్వరలో రావచ్చు.



# డిఫరెంట్ లుక్‌లో శ్రీలీల.. పోస్ట్ వైరల్

యంగ్ సెన్సేషన్ శ్రీలీల.. ఈ ఏడాది 'రాబిన్‌హుడ్', 'జూనియర్' సినిమాలతో వచ్చింది. కానీ ఈ రెండు బాక్సాఫీస్ దగ్గర ఫెయిలయ్యాయి. ఈనెల 31న 'మాస్ జాతర' మూవీతో రానుంది. దీనిపై పెద్దగా అంచనాలైతే లేవు. ఇవి కాకుండా తెలుగు, తమిళ, హిందీలో తలో చిత్రం చేస్తోంది. ఇప్పుడు ఇన్ స్టాలో కొత్తగా ఓ ఫొటో పోస్ట్ చేసింది. ఇప్పుడిది ఏంటా అనే క్వశ్చన్ మార్క్‌గా మారింది. 'ఏజెంట్ మిర్చి'గా శ్రీలీల.. అక్టోబరు 19న ప్రకటన రానుందని చెబుతూ ఓ ఫొటోని ఇన్ స్టాలో పోస్ట్ చేసింది. ఇందులో గ్లామరస్‌గా రఫ్ అండ్ టఫ్ లుక్‌లో కనిపించింది. క్యాప్షన్ చూస్తుంటే ఇదేదో హిందీ ప్రాజెక్టులా అనిపిస్తుంది. అయితే అది సినిమానా లేదా వెబ్ సిరీస్ అనేది క్లారిటీ రావాల్సి ఉంది. ఇవేం కాకుండా యాడ్ లాంటిది అయినా ఆశ్చర్యపోనక్కర్లేదు.ఇకపోతే శ్రీలీల ప్రస్తుతం పవన్ కల్యాణ్ 'ఉస్తాద్ భగత్ సింగ్', శివకార్తికేయన్ 'పరాశక్తి', కార్తిక్ ఆర్యన్‌తో ఓ రొమాంటిక్ సినిమా చేస్తోంది. ఇండస్ట్రీలో ఈ బ్యూటీ నిలబడాలంటే ఇవి కచ్చితంగా హిట్ కావాల్సిన పరిస్థితి. ఎందుకంటే హీరోయిన్‌గా కెరీర్ మొదలుపెట్టిన వరస చిత్రాల్లో నటించింది. కాకపోతే 'ధమాకా', 'భగవంత్ కేసరి'తో పాటు 'పుష్ప 2'లో ఐటమ్ సాంగ్ తప్పితే మిగతావి ఏవి ఉపయోగపడలేదు. ఇప్పుడు చేస్తున్న మూవీస్‌పై కాస్త బజ్ ఉంది. మరి శ్రీలీల లక్ ఏమవుతుందో చూడాలి?

## థామాలో రష్మిక-మలైకా స్పెషల్ డ్యాన్స్.. 'పాయిజన్ బేబీ' వీడియో చూశారా.!




బాలీవుడ్‌లో హారర్-కామెడీ స్త్రీ యూనివర్స్ నుంచి మరో బ్లాక్‌బస్టర్ సిద్ధమవుతోంది. మడాక్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ఆయుష్మాన్ ఖురానా, రష్మిక మందన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'థామా'. ఈ చిత్రం దీపావళి కానుకగా అక్టోబరు 21న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ప్రమోషన్స్‌లో భాగంగా సినిమా నుంచి 'పాయిజన్ బేబీ' అంటూ సాగే స్పెషల్ వీడియోను విడుదల చేశారు. ఈ సాంగ్‌లో రష్మిక మందన్నా, మలైకా అరోరా తమ డ్యాన్స్‌తో అభిమానులకు పిచ్చెక్కిస్తున్నారు. ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వంలో రూపొందిన ఈ హారర్-కామెడీ, మడాక్ యూనివర్స్‌లోని ఐదో చిత్రం ('స్త్రీ', 'భేదియా', 'ముంజ్యా', 'స్త్రీ 2' తర్వాత థామా).

# నేను భయపడ్డా కానీ ఊహించినంత ఏం జరుగలేదు.. పెళ్లిపై కీర్తిసురేశ్



మహానటి సినిమాతో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది కీర్తిసురేశ్. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో స్టార్ హీరోలతో సినిమాలు చేస్తూ వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా కొనసాగుతోంది. సుదీర్ఘ కాలంగా రిలేషన్‌షిప్‌లో ఉన్న కీర్తిసురేశ్, ఆంటోనీ థట్టిల్ ఫైనల్‌గా 2024లో వివాహబంధంతో ఒక్కటయ్యారు. తన కాలేజీ రోజుల్లో లవ్ స్టోరీ గురించి చెబుతూ తాము పెళ్లి చేసుకోవడానికి 15 ఏళ్ల వెయిట్ చేశామంది. జగపతిబాబు టాక్ షో జయమ్ము నిశ్చయమ్మురా టాక్ షోలో ఆసక్తికర విషయాన్ని షేర్ చేసుకుంది కీర్తిసురేశ్.కీర్తిసురేశ్, ఆంటోనీ రిలేషన్‌షిప్ 2010లో మొదలైందట. ఈ విషయంపై కీర్తిసురేశ్ మాట్లాడుతూ.. తాను సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చేకంటే ముందు 2010 ఇద్దరి రిలేషన్‌షిప్ మొదలుపెట్టినట్టు చెప్పారు. నేను కాలేజీ పూర్తి చేసి నా కెరీర్‌పై ఫోకస్ పెట్టాలనుకున్నా. ఐదారేళ్లు లాంగ్ డిస్టేన్స్ రిలేషన్‌షిప్‌లో ఉన్నాం. అతను ఖతార్‌లో ఉంటే.. నేను చెన్నైలో ఉన్నా. అతడు ఇండియా వచ్చిన తర్వాత మేమిద్దరం సెటిల్ అవ్వడానికి టైం కావాల్సి వచ్చింది. తమ మధ్య మతపరమైన విబేధాల కారణంగా నా కుటుంబం మా ఇద్దరి పెళ్లిని ఒప్పుకోదేమోనని భయపడ్డా. ఇంట్లో మతం సమస్యగా మారొచ్చని అనుకున్నాం. నాలుగేళ్ల క్రితం నాన్నతో ఆంటోని గురించి మాట్లాడాను. ఆయన చాలా తేలికగా పని అయిపోయేలా చేశారు. నేను ఊహించనంతగా అసలేం జరుగలేదంది కీర్తిసురేశ్.




# సంక్రాంతికి రెడీ అవుతున్న 'మన శంకర వరప్రసాద్ గారు'

## 'మీసాల పిల్ల' ఫుల్ సాంగ్‌తో అంచనాలు పీక్స్‌లో!

మెగాస్టార్ చిరంజీవి హీరోగా, లేడీ సూపర్‌స్టార్ నయనతార హీరోయిన్‌గా నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం కోసం మెగా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ భారీ చిత్రంలో విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో కనిపించనున్నారు. 2026 సంక్రాంతి బరిలో సినిమాను విడుదల చేయాలని మేకర్స్ లక్ష్యంగా పెట్టుకున్నారు. షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా కొనసాగుతోంది. ఇటీవల దసరా సందర్భంగా విడుదలైన 'మీసాల పిల్ల' ఫస్ట్ సింగిల్ ప్రోమో మెగా అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంది. చిరంజీవి గ్రేస్, ఎనర్జీతో చేసిన స్టెప్పులు, భీమ్స్ సిసిరీలియో ఇచ్చిన బీట్ ఫ్యాన్స్‌ను ఫుల్ ఉత్సాహంలోకి తెచ్చాయి. ఇప్పుడు ఆ పాట ఫుల్ లిరికల్ వీడియో కోసం ఎదురుచూస్తున్న అభిమానుల కోసం ఫుల్ సాంగ్ విడుదల చేశారు. ఈ సాంగ్ శ్రోతలని ఎంతగానో ఆకట్టుకుంది. లిరిక్స్ చాలా క్యాచీగా ఉన్నాయి. ఉదిత్ నారాయణ చాలా రోజుల తర్వాత చిరు సినిమా కోసం వాయిస్ అందించారు. దీంతో సాంగ్‌పై హైప్ మరింత పెరిగింది. 'మీసాల పిల్ల' పాటకు భీమ్స్ సిసిరీలియో ఎనర్జిటిక్ మ్యూజిక్ అందించిన విషయం తెలిసిందే. చిరంజీవి స్టెప్పులు, అనిల్ మాస్ ట్రీట్మెంట్ కలిస్తే ఈ పాట సంక్రాంతి సెన్సేషన్ అవుతుందనే అంచనాలు పెంచేసింది. మొత్తానికి, 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా నుంచి వస్తున్న ప్రతి అప్‌డేట్ మెగా అభిమానుల్లో కొత్త ఉత్సాహం నింపుతోంది. 'మీసాల పిల్ల' ఫుల్ సాంగ్ విడుదల కావడంతో మెగా ఫ్యాన్స్ సంబరాల్లో మునిగిపోయారు. కాగా, . గతంలో ఉదిత్ నారాయణ చిరంజీవి కోసం 'కైకలూరి కన్నేపిల్లా', 'రామ్మా చిలకమ్మా', 'వానా వానా', 'రాధే గోవింద' వంటి సూపర్‌హిట్ సాంగ్ పాడారు. చాలా రోజుల తర్వాత ఇప్పుడు మన శంకర వరప్రసాద్ గారు కోసం మీసాల పిల్ల పాట పాడి ఛార్ట్‌బస్టర్ చేశారు. ఈ పాట ఇంత సక్సెస్ కావడం పట్ల ఫ్యాన్స్ కూడా ఫుల్ ఖుషీ అవుతున్నారు

## 'కాంతార'కు అక్కడ మాత్రమే భారీ నష్టాలు

కన్నడ సినిమా కాంతార చాప్టర్ 1 ప్రపంచవ్యాప్తంగా భారీ కలెక్షన్స్‌తో దూసుకుపోతుంది. ఇప్పటికే రూ. 500 కోట్ల క్లబ్‌లో చేరిపోయిన ఈ చిత్రం కలెక్షన్ల జోరు మాత్రం తగ్గడం లేదు. సోమవారం కూడా సుమారు రూ. 20 కోట్లకు పైగానే రాబట్టినట్లు బాక్సాఫీస్ వర్గాలు చెబుతున్నాయి. 12 రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ.675 కోట్ల గ్రాస్ మార్క్‌ను అందుకున్నట్లు ఇండస్ట్రీ వర్గాలు తెలుపుతున్నాయి. దీంతో బాహుబలి-1 ఫైనల్ కలెక్షన్స్ మార్క్‌ను కాంతార దాటేసింది. అయితే, కాంతారా చాప్టర్ 1 అమెరికాలో బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లు రాబట్టినప్పటికీ గణనీయమైన నష్టాలను చవిచూసే ఛాన్స్ ఉంది. ఇప్పటివరకు, ఈ చిత్రం దాదాపు రూ. 4 మిలియన్ల డాలర్స్ (రూ. 36 కోట్లు) వసూలు చేసింది. అందుకు సంబంధించిన పోస్టర్‌ను కూడా తాజాగా మేకర్స్ షేర్ చేశారు. ఈ కలెక్షన్స్ నంబర్ పర్వాలేదనిపించినప్పటికీ బ్రేక్-ఈవెన్ మార్కుకు చాలా దూరంలో ఉంది. ఈ సినిమాను చాలా ఎక్కువ ధరకు అమెరికాలో కొనుగోలు చేశారని తెలుస్తోంది. ఈ మూవీ బ్రేక్ ఈవెన్ చేయడానికి దాదాపు రూ. 8 మిలియన్ల డాలర్స్ అవసరం అవుతుంది. ఆ మార్క్‌ను కాంతార అందుకోవడం దాదాపు అసాధ్యమనే చెప్పాలి. దీంతో అమెరికాలో కాంతార నష్టాలు మిగల్చడం తప్పదని సమాచారం. అయితే, తెలుగు, కన్నడ, తమిళ్, హిందీ బెల్ట్‌లో మాత్రం భారీ లాభాల దిశగా కాంతార దూసుకుపోతుంది. దీపావళి సందర్భంగా ఈ వారంలో మరో నాలుగు ప్రధాన సినిమాలు విడుదల కానున్నడంతో కాంతారా చాప్టర్ 1 కలెక్షన్స్ ప్రపంచవ్యాప్తంగా మరింత తగ్గే ఛాన్స్ ఉంది. ఏదేమైనా మరో మూడు రోజులు మాత్రమే కాంతార సందడి కనిపించనుంది. ఈ ఏడాదిలో ఛావా సినిమా రూ. 800 కోట్ల కలెక్షన్స్‌తో టాప్ వన్‌లో ఉంది. ఇప్పుడు కాంతార కూడా ఆ మార్క్‌ను అందుకోవాలని చూస్తుంది. 2022లో విడుదలైన కాంతార చిత్రానికి ప్రీక్వెల్‌గా కాంతార చాప్టర్ 1 నిర్మించారు. రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో రుక్మిణి వసంత్, జయరామ్, గుల్షన్ దేవయ్య కీలక పాత్రల్లో నటించారు.



Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,